



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 342 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 29 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

**ఉమ్మడి కుటుంబాల్లో ఉంటే.. పథకాలు రావనే ఆందోళన వద్దు**
**అవసరమైతే పథకాల్ని రీడిజైన్ చేస్తాం**

- ప్రతి కుటుంబానికీ ఒక స్కోరు : ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రతి కుటుంబానికీ అందుతున్న సంక్షేమం, వారి అవసరాలు తెలుసుకునే సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలి.
- అర్హులందరినీ గుర్తించాలి. సంక్షేమ పథకాలన్నింటినీ సంతృప్తస్థాయిలో అందించాలి.
- సమాచారాన్ని అనుసంధానించి ప్రతి కుటుంబానికీ ఒక స్కోరు కేటాయించాలి. దీనికోసం ఫ్యామిలీ కార్డు ఇవ్వాలి

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**


ఆధార్ తరహాలోనే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఫ్యామిలీ కార్డు అందించాలని, అందులో కుటుంబసభ్యుల అవసరాలు, ప్రభుత్వం నుంచి పొందుతున్న పథకాల వివరాలు పొందుపరచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి కుటుంబంగా ఉంటే సంక్షేమ పథకాలు రావనే ఆందోళన వద్దని, అవసరమైతే వాటిని రీడిజైన్ చేస్తామని చెప్పారు. పాపులేషన్ పాలసీ రూపొందించే దిశగా కసరత్తు చేయాలని సూచించారు. కుటుంబ ప్రయోజన పర్యవేక్షణ వ్యవస్థపై గురువారం ఆయన సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అందులోని ప్రధానాంశాలు.. ప్రతి కుటుంబానికీ అందుతున్న సంక్షేమం, వారి అవసరాలు తెలుసుకునే సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలి. అర్హులందరినీ గుర్తించాలి. సంక్షేమ పథకాలన్నింటినీ సంతృప్తస్థాయిలో అందించాలి. సమాచారాన్ని అనుసంధానించి ప్రతి కుటుంబానికీ ఒక స్కోరు కేటాయించాలి. దీనికోసం ఫ్యామిలీ కార్డు ఇవ్వాలి. ప్రభుత్వం అందించే పథకాలన్నీ ఆ కార్డులో ఉండాలి. కుటుంబంలో సభ్యులందరికీ కార్డు ఇవ్వాలి. ఆధార్ తరహాలో అన్ని - మిగతా2లో



## ఎన్డీయేకు 324.. ఇండియాకు 208

- ఇండియా టుడే-సీ ఓటర్ మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వేలో వెల్లడి
- ఈ ఏడాది జూలై 1 నుంచి ఆగస్టు 14 దాకా ఈ సర్వే
- సీవోటర్ రెగ్యులర్ ట్రాకర్ డేటా ద్వారా మరో 1,52,038 మంది అభిప్రాయాలు సేకరణ
- పార్టీల పరంగా చూస్తే బీజేపీకి సొంతంగా 260 సీట్లు, కాంగ్రెస్‌కు సొంతంగా 97 సీట్లు వస్తాయని వెల్లడి

5




## ప్రతి కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండాలి

- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్
- జనాభా స్థిరీకరణతోపాటు క్షీణతను నిరోధించడానికి ఇది దోహదపడుతుంది
- జనాభా పెరుగుదల ఓ వరమైనప్పటికీ.. కొంత భారమే
- అందరికీ ఆహారం సహా అన్ని వసతులు అందించాలి
- జనాభా నియంత్రణ విధానం ఉన్నది అందుకే.

## ట్రంప్ సుంకాలపై కేంద్రం కసరత్తు




- అమెరికాయేతర మార్కెట్లకు విస్తరణ
- 40 కీలక దేశాల గుర్తింపు.. భారతీయ ఉత్పత్తుల ఎగుమతుల పెంపునకు కార్యాచరణ
- ఎగమతిదార్లను ఆదుకోవడం కోసం రూ.25 వేల కోట్లతో మిషన్
- స్టాక్‌మార్కెట్లపై సుంకాల ప్రభావం.. రెండు రోజుల్లో రూ.9.6 లక్షల కోట్ల నష్టం

5



## మీ మోసాలతో అక్కచెల్లెమ్మలకూ వెన్నుపోటు

**సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపాటు**
**మహిళలకు ఫ్రీ బస్సు హామీ ఆంక్షల మధ్య అరకొరగా అమలు**

- ఆ చిన్న హామీని సైతం చెప్పినట్టుగా అమలు చేయకుండా మోసం
- ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్-7 అంటూ సినిమాలు, సీరియళ్లను మించి వీడియో ప్రకటనలు.. గత ఏడాది జూన్ నుంచే అమలు చేస్తామని హామీ
- తీరా 14 నెలల పాటు ఆ ఊసే ఎత్తకుండా కాలయాపన
- 11,256 బస్సులు ఉంటే కేవలం 6,700 బస్సుల్లోనే ఉచితం
- ఈ బస్సుల్లో కూడా ఆంక్షలు.. 950 నాన్‌స్టాప్ బస్సులకు వర్తించదని బోర్డులు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

గత ఎన్నికల్లో మహిళలకు ఫ్రీ బస్సు హామీ ఇచ్చి.. ఆ చిన్న హామీని కూడా మీరు చెప్పినట్టుగా అమలు చేయడం లేదంటూ సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్-7 అంటూ మహిళలందరినీ నమ్మించి.. గత ఏడాది జూన్ నుంచే వాటిని అమలు చేస్తామని ఇంటింటా బాండ్లు పంచి.. 14 నెలలపాటు ఆ ఊసే - మిగతా2లో



## 31న జిన్‌పింగ్‌తో మోదీ భేటీ

- వచ్చే నెల 1న పుతిన్‌తో సమావేశం
- భారత్-చైనా సంబంధాలు, పరస్పర సహకారంతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారు చర్చించే అవకాశం
- భారత్-అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు ఒత్తిడికి లోనవుతున్న నేపథ్యంలో చైనా, రష్యా అధినేతలతో భారత ప్రధానమంత్రి ప్రత్యేకంగా సమావేశం కాబోతుండడం ప్రాధాన్యం

5

## అమరావతి మీదుగా బుల్లెట్ రైలు

**హైదరాబాద్-చెన్నై కారిడార్ వయా సీఆర్డీయే**
**ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం.. ఏపీలో 8, తెలంగాణలో 6 స్టేషన్లు**
**హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌తో.. కర్నూలు, అనంతపురం మీదుగానూ బుల్లెట్ రైలు**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీ రాజధాని అమరావతి మీదుగా బుల్లెట్ రైళ్లు దూసుకెళ్తాయి. ఈ రైళ్లు పరుగులు పెట్టేందుకు వీలుగా హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. దీని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఇది సీఆర్డీయే మీదుగా - మిగతా2లో





## గవర్నర్లు జడ్జిలు కాదు

**బిల్లులపై న్యాయ సమీక్ష వాళ్ల పని కాదు**
**తమిళనాడు తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు**

5



## కూటమి ఐక్యతే కీలకం

- లేకుంటే అభివృద్ధిలో ముందుకెళ్లలేం
- సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారాలపై చట్టం తెద్దాం
- జనసేన ప్రజాప్రతినిధులతో అధినేత పవన్‌కల్యాణ్
- విశాఖలో జనసేన శాసనసభాపక్షం, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్**

'కూటమి ఐక్యత చాలా కీలకం. ఆ ఐక్యతను మన పనుల ద్వారానే నిలబెట్టాలి. రాష్ట్రంలో కూటమి లేకపోతే అభివృద్ధిలో ముందుకెళ్లలేం' అని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం విశాఖ బీచ్‌రోడ్డులోని వైఎంసీఏ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జనసేన శాసనసభా పక్ష సమావేశం మూడు గంటలసేపు సాగింది. నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారనే అంశంపై చర్చించారు. 'జనసేన పార్టీకి ఉన్న మంత్రిత్వ శాఖల ద్వారా మీ నియోజకవర్గాల్లో ఏం అభివృద్ధి చేయగలం? ఇతర శాఖలకు సిఫార్సు చేసి ఏ ప్రాజెక్టులు తీసుకురాగలమో గుర్తించాలి. రైతులకు త్వరితగతిన డబ్బులు జమ చేశామని, స్త్రీశక్తి పథకం ఎంతో ఉపయోగకరమని ప్రజలకు చెప్పాలి. చేసిన మంచిని చెప్పి గుర్తింపు తెచ్చుకోవాలి' అని పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. 'ఎన్నో పోరాటాలు చేసి అధికారంలోకి - మిగతా2లో

# మీ మోసాలతో అక్కచెల్లెమ్మలకూ వెన్నుపోటు

-మొదటిపేజీ తరువాయి

ఎత్తకుండా వెన్నుపోటు పొడిచారంటూ మండిపడ్డారు. సవాలక్ష ఆంక్షలు పెట్టి.. హామీలకు కోతలు పెడుతున్నారు.. ఇది మోసం కాదా? దగా కాదా? అంటూ నిలదీశారు. అందుకే బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ అంటూ వ్యంగోక్తులు విసిరారు. ఈ మేరకు గురువారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే.. చంద్రబాబు గారూ.. మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు. మహిళలకు ఫ్రీ బస్సు పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్న హామీని కూడా మీరు చెప్పినట్టుగా అమలు చేయడం లేదు. ఎన్నికలకు ముందు సూపర్%–%6, సూపర్ %–%7 అంటూ అద్భుత సన్నివేశాలతో సినిమాలు, సీరియళ్లను మించి వీడియో ప్రకటనలతో మహిళలందర్నీ నమ్మించారు. అధికారంలోకి వస్తే.. జూన్ నుంచే హామీలు అమలు చేస్తామని ఇంటింటా బాండ్లు పంచారు. 14 నెలలపాటు ఆ ఊసే ఎత్తలేదు. తీరా ఇప్పుడు అతిచిన్న హామీ అయిన ఉచిత బస్సు ప్రయాణంకూడా, అన్ని బస్సుల్లో కాదు, కొన్ని బస్సుల్లోనే ఉచితం అంటున్నారు. ఆ కొన్ని బస్సుల్లో కూడా సవాలక్ష ఆంక్షలు పెట్టారు. రాష్ట్రం అంతా కాదు, కొన్ని చోట్లకే అంటున్నారు. ఆర్టీసీలో 16 కేటగిరీ బస్సులు ఉంటే అందులో కేవలం 5 రకాల బస్సుల్లోనే, మొత్తంగా 11,256 బస్సులు ఉంటే అందులో కేవలం 6,700 బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేశారు. ఈ బస్సుల్లో కూడా ఆంక్షలు పెట్టారు. 1,560 ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉంటే, అందులో 950 నాన్ స్టాప్ బస్సులకు ఈ పథకం వర్తించదంటూ ఏకంగా బోర్డులు పెడుతున్నారు. ఇది అక్కచెల్లెమ్మలకు చేసిన మోసం కాదా? దగా కాదా? చంద్రబాబు గారూ.. మీరు ఇంత మోసం చేసి కూడా మీరు చేస్తున్న ప్రచారాలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. బస్సు ఎక్కితే చాలు మహిళలంతా లక్షాధికారులు అయిపోయినట్టుగా మీరు అంటున్న మాటలు విని మహిళలంతా నివ్వెరపోతున్నారు. 2014%–%19 మధ్య డ్వాక్రా రుణాల మాఫీ పేరిట మాయచేసి, చివరకు వడ్డీ సైతం ఎగరగొట్టి, తర్వాత



మీరు వెన్నుపోటు పొడిచిన ఆ రోజులను కూడా మహిళలంతా మరోసారి చర్చించుకుంటున్నారు. మా ఐదేళ్ల కాలంలో మేం చేసిన మంచినీ గుర్తు చేసుకుంటున్నారు. మా ప్రభుత్వ హయాంలో దేశంలో తొలిసారిగా మేం ప్రవేశ పెట్టిన అమ్మఒడి పథకాన్ని మీరు తొలి ఏడాది ఎగ్గొట్టారు. ఒక్కో ఏడాది ఒక్కో పిల్లాడికి రెండేళ్లకు గాను రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.13 వేలే ఇచ్చారు. చాలా మంది పిల్లలకు అది కూడా అందలేదు. మొత్తం 87 లక్షల మంది పిల్లలకు ఇవ్వాల్సి ఉంటే, 30 లక్షల మంది పిల్లలకు కోత పెట్టారు. చంద్రబాబు గారూ.. కొనసాగుతున్న ఈ పథకాలన్నింటినీ మీరు నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి, మహిళలను మళ్లీ పేదరికంలోకి నెట్టి, లక్షలాది కుటుంబాలను దెబ్బ తీశారు. చేయకూడని ద్రోహం చేస్తూ, పైగా ఇచ్చిన అరకొర బస్సుల్లో ప్రయాణిస్తే లక్షాధికారులు అయిపోతారంటూ మోసపుచ్చే మాటలు మాట్లాడుతున్నారు. మీరు చేస్తున్నది మోసం కాదా? దగా కాదా? మహిళల స్వయం సాధికారత కోసం, వారి కాళ్ల మీద వారు నిలబడేలా మేం హామీ ఇచ్చిన విధంగా ఆసరా కింద రూ.25,571 కోట్లు వారి చేతికే అందించాం. సున్నా వడ్డీ కింద మరో రూ.5 వేల కోట్లు అదనంగా ఇచ్చాం. చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగులేదు. మహిళల స్వయం ఉపాధి కోసం చేయూత కింద ప్రతి ఏటా ఆ అక్కచెల్లెమ్మలకు రూ.18,750 చొప్పున 33,14,901 మందికి రూ.19,189.59 కోట్లు నేరుగా వారి చేతికే ఇచ్చాం. అమూల్, పీ అండ్ జీ, హిందుస్థాన్ లీవర్, మహీంద్రా, ఐటీసీ లాంటి ప్రఖ్యాత సంస్థలను బ్యాంకులతో అనుసంధానం చేస్తూ, వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా ప్రోత్సహిస్తూ, బ్రహ్మాండంగా అమలు చేశాం.

ఎప్పుడూలేని విధంగా కాపు నేస్తం కింద 4,62,878 మంది కాపు అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.2,029 కోట్లు, మేనిఫెస్టోలో మేం పెట్టకపోయినా, అగ్రకులాల్లోని పేదలైన అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఈబీసీ నేస్తం కింద మరో 4,95,269 మందికి రూ.1,876 కోట్లు ఇచ్చాం. 1.05 కోట్ల మంది మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేసి, డ్వాక్రా రుణాలపై వారు కట్టాల్సిన వడ్డీని మా ప్రభుత్వమే భరిస్తూ రూ.4,969 కోట్లు చెల్లించాం. 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మలకే ఇస్తూ వారి పేరు మీదే రిజిస్ట్రేషన్ చేశాం. ఇందులో ఏకంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. మహిళా సాధికారతలో మా పరిపాలనా కాలం ఒక స్వర్ణయుగం. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయం. మా చిత్త శుద్ధికి నిదర్శనం. మీరు ఏడాదికి ఇస్తానన్న 3 ఉచిత సిలిండర్ల పథకం కూడా ఈ మాదిరిగానే అఘోరించింది. గత ఏడాది మూడు సిలిండర్లకుగాను మీరు ఇచ్చింది ఒక్కటే. రాష్ట్రంలో 1.59 కోట్ల కనెక్షన్లు ఉంటే, ఏడాదికి మూడు సిలిండర్లకుగాను రూ.4,100 కోట్లు అవసరం. మొదటి ఏడాది ఇచ్చింది ఒక్క సిలిండర్. అదికూడా అందరికీ ఇవ్వలేదు. ఖర్చు చేసింది కూడా కేవలం రూ.764 కోట్లు. మిగిలిన 2 సిలిండర్లు ఎగ్గొట్టారు. ఇప్పుడు రెండో ఏడాది కూడా అంతే. మూడు సిలిండర్ల కోసం రూ.4,100 కోట్లకుగాను ఇప్పటికి ఇచ్చింది కేవలం రూ.747 కోట్లే. ఇది మోసం కాదా? దగా కాదా? అందుకే బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ!

# అమరావతి మీదుగా బుల్లెట్ రైలు

-మొదటిపేజీ తరువాయి

వెళ్లనుంది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా కూడా బుల్లెట్ రైళ్లు పరుగులు పెట్టేలా.. హైదరాబాద్–బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండింటి నిర్మాణంతో రెండు తెలుగు రాష్ట్రాల ముఖచిత్రమే మారిపోనుంది. మెట్రో నగరాల మధ్య బుల్లెట్‌రైళ్లు నడిపేందుకు కేంద్రం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తుండగా, ఇందులో ఏపీ మీదుగా హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు కారిడార్లకు చోటు కల్పించారు. ఈ రెండు కారిడార్లలోనూ హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కి.మీ. కామన్‌గా ఉండనుంది. అక్కడి నుంచి చెన్నై, బెంగళూరు వైపు వేర్వేరు కారిడార్లు ఉంటాయి.

**అమరావతి మీదుగా వెళ్లేలా..**

హైదరాబాద్–చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 744.57 కి.మీ., 839.5 కి.మీ., 749.5 కి.మీ.లతో మూడు ఎలైన్‌మెంట్లను పరిశీలించి, ఇందులో 744.5కి.మీ. ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఖరారు చేశారు. ఇందులో తెలంగాణలో ఆరు, ఏపీలో ఎనిమిది, తమిళనాడులో ఒక స్టేషన్ నిర్మిస్తారు.

ఇది హైదరాబాద్ పరిధిలోని.. హైదరాబాద్–ముంబయి హైస్పీడ్ రైలు కారిడార్ నుంచి మొదలై.. శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా వచ్చి సీఆర్డీయే మీదుగా గుంటూరు వైపు వెళ్తుంది. అక్కడి నుంచి చీరాలవైపు వెళ్లి విజయవాడ–చెన్నై రైల్వేలైన్‌కు సమాంతరంగా చెన్నై వెళ్తుంది.

తెలంగాణలో 236.48 కి.మీ., ఏపీలో 448.11 కి.మీ, తమిళనాడులో 59.98 కి.మీ. వెళ్తుంది.

ఇది నేరుగా చెన్నైకి కాకుండా తిరుపతి మీదుగా వెళ్లేలా ఎలైన్‌మెంట్‌లో మారిస్తే తిరుపతికి వెళ్లేవారికి ప్రయోజనకరమనే చర్చ వచ్చింది.

గూడూరు నుంచి తిరుపతి మీదుగా చెన్నై వెళ్లేలా మారిస్తే.. కారిడార్ పొడవు మరో 53.5 కి.మీ. పెరగనుంది. అప్పుడు నాయుడుపేట, తడ తగలవు.



ఈ ప్రాజెక్టులో రెండు వరుసల లైన్ (డబుల్ ట్రాక్), లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కి.మీ. ట్రాక్ నిర్మించాలి.

హైదరాబాద్–బెంగళూరు హైవేకి సమాంతరంగా..

హైదరాబాద్–బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్‌కు 576.6 కి.మీ., 558.2 కి.మీ., 621.8 కి.మీ.తో మూడు ఎలైన్‌మెంట్లు పరిశీలించారు. ఇందులో 576.6 కి.మీ. ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఎంపికచేశారు.

ఇది చాలావరకు ప్రస్తుతమున్న హైదరాబాద్–బెంగళూరు హైవేకి సమాంతరంగా వెళ్తుంది.

తెలంగాణలో 4, ఏపీలో 6, కర్ణాటకలో 3 స్టేషన్లు నిర్మిస్తారు.

శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ సమీపంలో కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమలు ఉండడంతో.. అక్కడ దుద్దేబండ వద్ద స్టేషన్ ఏర్పాటుచేస్తున్నారు.

ఇందులో తెలంగాణలో 218.5 కి.మీ., ఏపీలో 263.3 కి.మీ., కర్ణాటకలో 94.80 కి.మీ. ఉంటుంది.

డబుల్ లైన్, అదనంగా లూప్‌లైన్స్, సైడింగ్‌లు కలిపి మొత్తం 1,363 కి.మీ. మేర ట్రాక్ నిర్మిస్తారు.

బుల్లెట్ రైలు చతుర్భుజి

హైదరాబాద్–అమరావతి–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు మధ్య బుల్లెట్ రైళ్ల కారిడార్లు పూర్తయ్యి.. అలాగే బెంగళూరు–చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు ప్రాజెక్టూ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు నగరాల మధ్య బుల్లెట్ రైళ్ల చతుర్భుజి వచ్చినట్లు అవుతుంది. దీనివల్ల ఈ నగరాల మధ్య గంట నుంచి రెండు గంటల్లోనే చేరుకునే అవకాశం కలగనుంది.

## ఆలోపతితో పాటు.. ఇతర వైద్య సేవలు

అనంతపురం

ఏపీలో ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ అన్నారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల వైజాగ్ లో రాబోతుంది. ఇందులో 2026?27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నాయి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016?17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయని వైద్య శాఖ ప్రకటన రిలీజ్ చేసింది. కేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయనీ దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ అన్నారువిశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేద శలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి. వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్ కు అనుమతి ఇస్తునీది. గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.విశాఖలోని శొంఠ్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుంది.కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయి.నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాల, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటుఆమోదం కోసం కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ వెల్లడించారు. ధర్మవరంలో ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉండాల్సిన ఆయుర్వేద ఆసుపత్రిని 50 పడకలతో ఏర్పాటుచేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మంత్రి సత్యకుమార్ ధర్మవరం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

-మొదటిపేజీ తరువాయి

అవసరాలకూ ఉపయోగించుకునేలా ఈ కార్డు రూపొందించాలి ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సచివాలయంలో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

బీసీ, ఎస్సీల్లో కొన్ని కులాలు వెనకబడి ఉన్నాయి. ఓసీల్లోనూ ఆర్థికంగా వెనకబడిన వారున్నారు. వారందరి అవసరాలూ గుర్తించాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారం క్రోడీకరించి అనుసంధానించుకోవాలి.

ప్రభుత్వ పథకాల కోసం ఉమ్మడి కుటుంబాలు విడిపోవడం బాధాకరం. ప్రతి కుటుంబమూ సంతోషంగా ఉండాలని కోరుకునే ప్రభుత్వం ఇది. కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితి తప్పించాలనుకుంటున్నాం.

కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఫ్యామిలీ కార్డు ఉపయోగపడాలి.

## కూటమి ఐక్యతే కీలకం

-మొదటిపేజీ తరువాయి

వచ్చాం. గతంలో విశాఖ వస్తే ఎన్నో నిర్బంధాలు చూశాను' అంటూ వైకాపా హయాంలో నోవోటెల్ హోటల్ వద్ద పోలీసులు అడ్డుకున్న ఘటనను పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. 'అలాంటి పరిస్థితుల నుంచి బలంగా పైకి వచ్చామంటే కార్యకర్తలే కారణం. వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదు. కార్యకర్తలు ఏం చెబుతున్నారో ముందు వినండి. వారు అసంతృప్తికి లోనవకుండా చూసుకోవాలి' అని హితవు పలికారు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు రెండు రోజులు ముందు మంగళగిరిలో భేటీ అవుదామని ఎమ్మెల్యేలతో అన్నారు. సోషల్ మీడియా.. ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేని అయోమయంలోకి ప్రజల్ని నెట్టేస్తోందని, ఇష్టానుసారం పెట్టే సోషల్ మీడియా పోస్టులపై అసెంబ్లీలో చర్చిద్దామని చెప్పారు.

**శాసనసభాపక్ష సమావేశంలో తీర్మానాలివీ**

అనంతరం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమ్మిళితంగా సాగడానికి సహకరిస్తున్న ప్రధానమంత్రి మోదీకి, సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ గ్రామసభలు, పల్లె పండుగ, అడవి తల్లిబాట కార్యక్రమాలు, గతేడాది వరదల సమయంలో రూ.4 కోట్లు విరాళంగా ఇవ్వడంపై అభినందనలు తెలుపుతూ మొదటి తీర్మానం చేశారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దీన్ని ప్రవేశపెట్టగా, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ బలపరిచారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వంపై, పాలకులపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించాలని కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు. రాజకీయాల్లో హుందాతనానికి తిలోదకాలిచ్చి కుటుంబాల్లోని ఆడవారిపట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటువంటి విశృంఖల ధోరణులను అరికట్టి మహిళల గౌరవ మర్యాదలు కాపాడేలా, ప్రభుత్వంపై అసత్య ప్రచారాలను నిలువరించేలా బలమైన చట్టం అవసరమని తీర్మానించారు. దీనిని నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగమాధవి ప్రవేశపెట్టగా, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బలపర్చారు.

జనవాణి ద్వారా నియోజకవర్గ స్థాయి సమస్యలతోపాటు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చట్టసభల్లో ప్రస్తావించేలా ఉపముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారు. ఏపీ విభజన సమస్యల పరిష్కారం, రాష్ట్రానికి మరిన్ని నిధులు సాధించేలా లోక్‌సభలో పలు అంశాలు ప్రస్తావించేలా నిర్దేశిస్తున్నారు. ఇదే స్ఫూర్తితో చట్టసభల్లో మరింత అంకితభావంతో జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా బాధ్యతలు నిర్వర్తిస్తామని తీర్మానించారు. ఈ తీర్మానాన్ని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ప్రవేశపెట్టగా, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ బలపరిచారు. అనంతరం పార్టీ ఎమ్మెల్సీ హరిప్రసాద్‌తో కలిసి అనకాపల్లి జిల్లా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. 'విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర పెద్దలతో జనసేన అధినేత చర్చించారు. స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం రూ.11 వేల కోట్లు సహాయం చేసిందంటే సీఎం, డిప్యూటీ సీఎంల కృషి ఫలితమేనని కార్యవర్గ సమావేశంలో తీర్మానించాం. స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతుందన్నారు' అని వివరించారు.

## ఆరోగ్య శాఖలో పదోన్నతుల పండుగ



అమరావతి

ప్రభుత్వ వైద్య కళాశాల్లో ప్రొఫెసర్ల కొరతను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో 63 మందికి పదోన్నతి లభించింది. జాతీయ వైద్య సంఘం నియమాల మేరకు వివిధ కళాశాలల్లో ప్రొఫెసర్ల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం నిబంధనలు సడలించింది. నిబంధనల ప్రకారం అసోసియేట్ ప్రొఫెసర్‌గా మూడేళ్ల పనిచేసిన వారు మాత్రమే ప్రొఫెసర్ పదోన్నతికి అర్హులు. అయితే ప్రభుత్వం దీన్ని సడలిస్తూ.. ఒక ఏడాది అనుభవమున్న అసోసియేట్ ప్రొఫెసర్లను కూడా ప్రొఫెసర్లుగా నియమించేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు 11 క్లినికల్ విభాగాలు, 2 నాన్ క్లినికల్ విభాగాల్లో 63 మందిని డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) పదోన్నతికి సిఫారుసు చేసింది. ఈ విధంగా పదోన్నతి పొందిన ప్రొఫెసర్లకు పోస్టింగులు ఇచ్చేందుకు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆమోదం తెలిపారు. పదోన్నతి పొందిన వారిలో 35 మంది కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో, 38 మంది పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పని చేయడానికి అంగీకరించగా.. వారందరికీ పోస్టింగ్‌లు ఇచ్చారు. కాగా, ఆరోగ్యశాఖలో సుదీర్ఘకాలంగా పదోన్నతికి నోచుకోని డిప్యూటీ డైరెక్టర్ల (డీడీ)కు ఎట్టకేలకు ప్రమోషన్ లభించింది. సర్వీసు నిబంధనల ప్రకారం రెండేళ్లు డీడీగా పనిచేసిన వారు జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతికి అర్హత లభిస్తుంది. అయినా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో పనిచేస్తున్న ఐదుగురు డీడీలు 20 ఏళ్లుగా పదోన్నతి కోసం ఎదురుచూస్తున్నారు. మరో ఇద్దరు 11 ఏళ్లుగా పదోన్నతి లేక ఇబ్బంది పడుతున్నారు. కాగా, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌లో డిప్యూటీ డైరెక్టర్లుగా ఉన్న రాజాభాను, పాండురంగప్రసాద్‌కు జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతులు కల్పించి, పోస్టింగ్స్ ఇచ్చారు.

## పార్టీ విస్తరించేది ఎలాగ..?

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024 ఎన్నికల పరిస్థితులు వేరు. 2029లో జరగబోయే పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఎందుకంటే 2024కు ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నడూ అధికారంలో ఉండలేదు. అదే సమయంలో ఆయనపై జనంలో కూడా బాగా హోప్స్ ఉన్నాయి. పవన్ కల్యాణ్ నీతి మంతుడు. నిజాయితీ పరుడు. రాజకీయాల్లో అవినీతి చేసి డబ్బులు సంపాదించాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ అదే నిజం. ఎందుకంటే ఆయన సినిమాల ద్వారానే తన ఆదాయాన్ని సంపాదించుకుంటారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 29 ఆగస్టు 2025




www.viswamvoice.com

## మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి వేడుకలు నిర్వహించడం అభినందనియం

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు

అచ్చాయమ్మా కాలనీ 4 వ వీధి నందు శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** వినాయక చవితి వేడుకలలో ప్లాస్టో ప్యారిస్ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొవ్వూరు పట్టణంలోని అచ్చాయమ్మా కాలనీ నాలుగో వీధి నందు శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన మట్టి వినాయక విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించు కోవడం అందరి బాధ్యత అని సాంప్రదాయమైన పండుగలను నిర్వహించుకోవడంతోపాటు పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. వినాయచవితి వేడుకలలో మట్టి వినాయక విగ్రహాలని ఏర్పాటుచేసిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ అచ్చయమ్మ కాలనీ నాలుగో వీధి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, కొవ్వూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కాకర్ల సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులు గోపిశెట్టి శివకృష్ణ, మహిళా మోర్చా నాయకులు గోపిశెట్టి భువనేశ్వరి తదితరులు పాల్గొని మట్టి వినాయకుని విగ్రహానికి పూజలు నిర్వహించారు

## వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న తెలుగు దేశం యువ నాయకుడు పెందుర్తి అభిరామ్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో లంకూరు గ్రామం వడ్డీల పేట నందు జరిగిన బాల గణపతి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాల నిర్వహణ వ్యవహారాల పర్యవేక్షణ పెందుర్తి వెంకటేష్ తనయుడు రాజానగరం నియోజకవర్గ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల ప్రతి పనిలో విజయం సిద్ధించాలని, ఆ వినాయక స్వామిని కోరుకోవడం జరిగిందని అన్నారు. మహిళలు,పురుషులు, చిన్నారులు అనే తేడా లేకుండా అంతా ఐకమత్యంతో పండుగను జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. గణనాథుడి ఆశీస్సులు రాజానగరం నియోజకవర్గం ప్రజల ప్రతి పనిలో విజయం సిద్ధించాలని విఘ్నాధిపతి మీకు సుఖ సంతోషాలను ప్రసాదించాలని కోరుకున్నానని అన్నారు. రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పలు గణేశుడి ఉత్సవాల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఆయా మండపాల్లో గణేశుడు ఘనంగా పూజలు అందుకున్నారన్నారు. వినాయక చవితి భారతీయులకు ముఖ్యమైన పండుగలలో ఒకటని. పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటున్నామని అన్నారు. గణేశుడు ఆరంభాలకు దేవుడని మరియు జ్ఞానం తెలివితేటలను గణపయ్య ప్రసాదిస్తారని అనుగ్రహం పొందితే అన్ని కార్యాలూ జరుగుతాయని భారతీయుల ప్రగాఢ నమ్మకం అని తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే రాజానగరం నియోజకవర్గ కూటమి నాయకులకు,ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు అభిరామ్ అభిరామ్ తెలిపారు. గోదావరి నదీ ప్రవాహం ఎక్కువగా ఉంది కనుక నిమజ్జనం సమయంలో అధికారుల ఆదేశాను పాటిస్తూ దైవభక్తితో అందరూ వినాయకుడిని పూజించుకోవాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముళ్ళ సుబ్బారావు,కొడవాటి వెంకటరామారావు,గుళ్ళి దుర్గాప్రసాద్,బుద్దాల అనిల్ కుమార్,పెంటా శ్రీను,గుళ్ళి శ్రీరామ్,ముళ్ళ దుర్గాప్రసాద్,పెంట హేమంత్,బుద్దాల శివసాయి,వడ్డీల పేట బాల గణపయ్య ఉత్సవ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లిబాబు భూమిని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

దుర్మార్గపు చర్య మానుకోవాలి

ప్రశాంత వాతావరణాన్ని భయభ్రాంతంగా సృష్టిస్తే చూస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు

జిల్లా టిడిపి నాయకులు స్ట్రాంగ్ వార్నింగ్





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రశాంతంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లా పరిసర ప్రాంతాలను భయభ్రాంతులను చేస్తూ కడప జిల్లా మాదిరిగా చేస్తే కూటమి ప్రభుత్వం సహించేది లేదని రెడ్డిమణి హెచ్చరించారు.గత ప్రభుత్వం మాదిరి ఇస్తాను సారంగా వ్యవహరిస్తూ పోలీస్ వ్యవస్థను సైతం తన కనుసన్నలతో నడిపిస్తానంటే ప్రస్తుత ప్రభుత్వం చూస్తూ ఊరుకోదాన్ని దీనికి ఉదాహరణ రాజానగరంలో జరుగుతున్న సంఘటనని టిడిపి జిల్లా నాయకుడు రెడ్డిమణి అన్నారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించిన అనంతరం కార్యాలయం బయట నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజనగరం వాసి అయిన వంకా మల్లిబాబు కి చెందిన 10 ఎకరాల ల్యాండ్ ధ్వంసం చేయడం దుర్మార్గపు చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజక్షన్ ఆర్డర్లో ఉన్న భూమికి వెళ్లి అర్ధరాత్రి 200 మందితో భూమిని నరికారని ఆరోపణలు చేశారు.ఈ విషయమై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కలిసి పలువురు నగర ప్రముఖులు, టిడిపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎస్పీ నరసింహకిషోర్ వెంటనే సదరు పోలీస్ స్టేషన్ అధికారికి విచారణ చేపట్టాలని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు పంపినట్లు రెడ్డిమణి తెలిపారు. ఎస్పీ నర్సింహా కిషోర్ స్పందించిన తీరు తమకు ఎంతో సంతోషకరంగా ఉందని, పోలీసు వ్యవస్థ పై నమ్మకం కలిగించేలా ఉందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని తన చేతుల్లో ఉంచుకునే విధంగా ప్రయత్నిస్తున్న వారందరినీ కూటమి ప్రభుత్వం ఒక గాడిలా పెట్టి, సామాన్యుడికి, ప్రజలందరికీ న్యాయం జరిగేలా చేస్తుందని ఆయన భరోసా కల్పించారు. బాధితుడు మల్లిబాబు మాట్లాడుతూ...తన భూమి ఇంజక్షన్ ఆర్డర్లో ఉందని, కోర్టు ఉత్తర్వులు బేకాదరు చేస్తూ తన పది ఎకరాల భూమిని ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ నాయకులు తనకు అండగా నిలిచి తనలో మనోధైర్యాన్ని నింపారని, తన భూమిని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారిని కలిశానని మల్లి బాబు అన్నారు. స్పందించిన ఎస్పీ వెంటనే సదరు పోలీస్ స్టేషన్ అధికారికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు పంపినట్లుగా తెలిపారని ఆయన అన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర,తెలంగాణ చైర్ పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అరాచకాలు తగ్గాయని, రాజానగరంలో జరిగిన ఈ ఘటన మరల గత ప్రభుత్వ పాలన ధోరణి గుర్తు చేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎస్పీ తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారని ఆమె అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మానవ హక్కులను కాపాడే విధంగా, ప్రజల పక్షాన, న్యాయం పక్షాన నిలిచే విధంగా పనిచేస్తుందని ఆమె అన్నారు.హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బాధితుని తరపున నిలబడి బాధితునికి అండగా నిలుస్తుందని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సెక్రెటరీ గంగిశెట్టి చంటిబాబు,డాక్టర్ ఖండవల్లి లక్ష్మి,దాసరి శ్రీనివాస్,మునస అప్పారావు,కందులు బాబు రాయుడు, రాయుడు శ్రీను, నూనె వెంకన్న, కట్టే సత్తిబాబు,కాపవరం శ్రీను, పంచికట్ల నాగు,బత్తుల నాగేశ్వరరావు,వంకా సత్తిబాబు,మార్గని చంటిబాబు, బుడ్డిగ అప్పారావు,కొత్తపల్లి గాంధీ,రాయి చిట్టిబాబు, బొడ్డపాటి నాగేశ్వరరావు, పడమట శ్రీను,మార్గాని శ్రీను,చిటికెల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు 30శాతం రిజర్వేషన్ బిల్లును అమలు జరపాలి

పార్లమెంట్లో చట్టబద్ధత తేవాలని రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు డిమాండ్

ఈనెల 30న విశాఖలో గాంధీ విగ్రహం వద్ద మహిళలతో ధర్నా..





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలకు 30శాతం రిజర్వేషన్ బిల్లును అమలు జరపి పార్లమెంట్లో చట్టబద్ధత తేవాలని ఆంధ్ర ప్రదేశ్ బీ.సీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక గణేష్ చౌక్ ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ కేసన శంకర్రావు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన విశాఖపట్నంలో మహిళలతో నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని, 'బీసీ మహిళలకు సబ్ కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసిన తరువాతే అమలు జరపాలన్న"ప్రధాన డిమాండ్ పై, ఈనెల 30 వ తేదీ విశాఖపట్నంలో జరుగు "మహిళల నిరాహార దీక్ష"లను జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు బీసీ మహిళా లోకానికి పిలుపు నిచ్చారు. ఇంకా వారు మాట్లాడుతూ, జాతీయస్థాయిలో జన గణన లో కులగణన జరిగి,ఆపై నియోజకవర్గాల పునర్విభజన చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్లను అమలు జరపాల్సి ఉన్నదన్నారు. అనాదిగా భారతీయ ఆధిపత్య- పెత్తందారీ సమాజంలో, ఓబీసీలు మొత్తంగా సామాజిక అణచివేతకు ఆర్థిక దోపిడీకి గురై, అన్ని రంగాలలో అన్ని విధాలా వెనుకబడి ఉన్నారన్నారు. కావున మహిళా రిజర్వేషన్లను దేశంలోని అన్ని వర్గాల మహిళలతో కలిపి 33 శాతం ఇవ్వడం వలన,బలహీన వర్గాలకు చెందిన ఓబీసీ మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎందుకంటే విద్యా పరంగా సాంఘికంగా- ఆర్థికంగా వెనుకబడిన ఓబిసి మహిళలు,అగ్రకుల మహిళలతో పోటీపడి ఎన్నికలలో గెలవడం అసాధ్యమన్నారు. పార్లమెంట్ చట్టం చేసిన విధంగా ఉన్నదున్నట్లు అమలు చేస్తే, 100 శాతం అగ్రకుల మహిళలతోనే పార్లమెంటు నింపబడుతుందన్నారు. ఓబీసీ మహిళలు ఒక్కరు కూడా నేటి ధనాధిక్య పెత్తందారీ వర్గ రాజకీయాలలో పాల్గొని, అగ్రకుల మహిళలను ఓడించి, చట్టసభలలో అడుగుపెట్టగలిగే పరిస్థితి లేదన్నారు. అన్ని విధాల బలమైన ఓసి మహిళలతో, బలహీన వర్గాల మహిళలు పోటీ పడలేరని పునరుద్ఘాటించారు. అందుకే ఓబిసి మహిళలకు సబ్- కోటానిస్తూ, సవరణ చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, వెనుకబడిన తరగతుల మహిళలు ఉద్యమించాల్సి వచ్చిందని శంకరరావు తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని, ఈనెల 30వ తేదీన, విశాఖలో జరుగు బీసీ మహిళల నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. పాత్రికేయుల సమావేశంలో బీసీ నాయకులు ముచ్చకర్ల సత్యనారాయణ,నరవ గోపాలకృష్ణ,బిల్డర్ చిన్న, మార్గాన్ సురేష్, శంకర్రావు తదితర బీసీ పెద్దలు పాల్గొన్నారు.

### ఆలోపతితో పాటు.. ఇతర వైద్య సేవలు

**అనంతపురం :** ఏపీలో ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ అన్నారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల వైజాగ్ లో రాబోతుంది. ఇందులో 2026?27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నాయి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016?17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయని వైద్య శాఖ ప్రకటన రిలీజ్ చేసింది. కేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయనీ దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ అన్నారువిశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి.

## కొవ్వూరు లో ఆశ్రయ ఫౌండేషన్ నూతన భవనం సెప్టెంబర్ 6 ప్రారంభం



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్న వ్యాధిగ్రస్తులకుచివరి దశలో ఆశ్రయ ఫౌండేషన్ ఆసరాగా నిలుస్తుందని ఆశ్రయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ పల్లవి అన్నారు. క్యాన్సర్ వ్యాధితో మరణానికి చెరువలో ఉన్న వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలని సేవా తత్పరతతో 2019 సంవత్సరంలో కొవ్వూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఆశ్రయ ఫౌండేషన్ దాతల సహకారంతో నందమూరు కు వెళ్లే రోడ్ నందు భవనాన్ని ఏర్పాటు చేసి సెప్టెంబర్ 6వ తేదీన ప్రారంభిస్తున్న సందర్భంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ పల్లవిలు మాట్లాడుతూ 2011 వ సంవత్సరంలో వాలంటీర్ గా పనిచేస్తూ ఆస్ట్రిక్లో ట్రైనింగ్ తీసుకోవడం జరిగిందని వ్యాధిగ్రస్తులతో ఏ విధంగా మాట్లాడాలి వారిని ఏ విధంగా చేరువ చేసుకోవాలి అనే విషయంలో శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు . క్యాన్సర్ మరియు బ్లడ్ క్యాన్సర్ ఎక్కువగా పిల్లలకు సోకుతుందని ఎక్కువ శాతం క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు గోదావరి జిల్లాలోనే ఉండడం జరుగుతున్న నేపథ్యంలో 2019 సంవత్సరంలో కొవ్వూరు పట్టణంలో మెయిన్ రోడ్ నందు ఆశ్రయ ఫౌండేషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. క్యాన్సర్ నాలుగో స్టేజి లో ఉన్న రోగికి చివరి దశలో తగిన రక్షణ కల్పిస్తూ అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స ఇవ్వడం జరుగుతుందన్నారు. చివరి దశలో ఉన్న క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఆశ్రయం కల్పించడంతోపాటు వివిధ వ్యాధుల సోకి ప్రాణాలు కోల్పోవడానికి చివరి దశలో వారికి ఆసరా కల్పిస్తూ మరణాన్ని సంతోషంగా స్వీకరించే విధంగా వారికి ఆశ్రయ ఫౌండేషన్ ఆసరాగా నిలుస్తుంది అన్నారు.

## శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన వినాయక చవితి వేడుకలోపాల్గొన్న కూటమి నాయకులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలంలో చిన్న కొండేపూడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గాభవాని ఓనర్స్ అండ్ వర్కర్స్ ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో 23వ గణపతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జామి రాంబాబు నాగమణి దంపతులు విగ్రహ దాతగా నిలిచారు. మండలంలో ఊరూరా,వాడవాడలా గణనాథులు అందంగా విభిన్న రూపాల్లో కొలువుదీరారు. చిన్నా,పెద్దా తేడా లేకుండా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి ప్రజాప్రతినిధులు వినాయకుని సేవలో తరించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు చిడిపి బంగారయ్య మాట్లాడుతూ మండల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గణేషుడిని ప్రార్థించినట్టు తెలిపారు. మండల కేంద్రంలో ఆటో యూనియన్ సభ్యుల సహకారంతో నేటికి 23 సంవత్సరాల నుండి ఈ గణపతి మహోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మండల ప్రజలు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఇనపాల రవి,కూటమి నాయకులు వలవల రాజా,కాంద్రు శేఖర్,గెద్దాడ త్రిమూర్తులు, బిజెపి మండల నాయకురాలు రాపాక వెంకటలక్ష్మి,న్యాయవాది నాళం లక్ష్మణ్,ఆటో యూనియన్ సభ్యులు ఈతకోట గంగాధర, సుందరపల్లి నాని,షేక్ అమీర్, మైలవరపు అప్పన్న,గొల్లవిల్లి కృష్ణ,బెజవాడ వీరబాబు,పసలపూడి సత్తిబాబు,గండిమాని శివ, కొత్తపల్లి శ్రీను,ముళ్ళ దుర్గారావు తదితర యూనియన్ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## పౌర సరఫరాల గోడౌన్ తనిఖీ చేసిన ఆర్డీఓ అఖిల



**రామచంద్రపురం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :-** ద్రాక్షారామ..జాయింట్ కలెక్టర్,అమలాపురం వారి ఆదేశములు మేరకు రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి దేవరకొండ అఖిల ద్రాక్షారామ మార్కెట్ యాడ్ నందు వున్న ఎమ్ఎలాఎస్ పాయింట్ రేషన్ షాప్ లకు సరఫరా చేసే గోడౌన్ ను తనిఖీ చేశారు.ఈ తనిఖీలో గోడౌన్లో నిలవ వున్న స్టాకు ఆన్లైన్ నందు మరియు ఫిజికల్ స్టాక్ ను రిజిస్టర్లో బ్యాలెన్స్ ప్రకారం సరిపోయాయ అని వెరిఫై చేసారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.మృత్యుంజయరావు, మరియు రామచంద్రపురం గోడౌన్ ఇంచార్జీ ప్రసన్న పాల్గొన్నారు.





## ఎడిటర్ వాయిస్

# అణు వ్యతిరేక ఉద్యమం ఆవశ్యకత

ప్రపంచ చరిత్రలో అణుశక్తి మానవ మేధస్సు ఆవిష్కరణకు ప్రతీకగా నిలిచినప్పటికీ, అదే శక్తి మానవ నాగరికతను నాశనం చేసే భయంకర శక్తిగా కూడా పరిణమించింది. ప్రపంచ శాంతి, మానవ రక్షణ, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలు నేటి యుగంలో అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అణు ఆయుధాలు మానవజాతికి శక్తి, ఆధిపత్యం, సాంకేతిక ప్రగతి యొక్క చిహ్నాలుగా భావించ బడినా వాటి విధ్వంసకర శక్తి ప్రపంచాన్ని పునరావృతంగా ఆలోచించేలా చేస్తోంది. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 29న అంతర్జాతీయ అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం జరుపు కుంటారు. 1991లో కజాఖ్‌స్తాన్ లోని సెమిపాలటిన్స్క్ అణు పరీక్షా క్షేత్రం మూతపడిన రోజు గుర్తింపుగా ఐక్యరాజ్య సమితి 2009 డిసెంబర్ 2న తీర్మానం ఆమోదించి ఈ దినోత్సవాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ నిర్ణయం అణు పరీక్షలు మానవ జాతిపై మోపిన విపరీతమైన దుష్పరిణామాలను స్మరింప జేయడమే కాక భవిష్యత్తులో అణు ముప్పులను నివారించే ప్రయత్నాలకు ఒక బలమైన ఆహ్వానం. ప్రపంచ చరిత్రలో అణు పరీక్షల మొదటి దృశ్యం 1945 జూలై 16న అమెరికా న్యూ మెక్సికోలోని అలమోగోర్డోలో "ట్రినిటీ" పేరిట జరిగిన ప్రయోగమే. తరువాత అదే సంవత్సరం జపాన్‌పై హిరోషిమా, నాగసాకిపై అణు బాంబులు ప్రయోగించ బడినప్పుడు ప్రపంచం అణు శక్తి యొక్క భయానకతను ప్రత్యక్షంగా చూచింది. ఆ ఘోర వినాశనం లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్నదే కాక తరతరాల పాటు ఆ ప్రాంతాల్లో వికలాంగత్వం, కేన్సర్లు, పర్యావరణ కాలుష్యం వంటి అపరిమిత కష్టాలను మిగిల్చింది. ఆ తర్వాత అమెరికా, సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా తదితర దేశాలు యుద్ధ కాలంలో ఆధిపత్య పోరులో భాగంగా వందలాది అణు పరీక్షలు జరిపాయి. ఈ పరీక్షలు కేవలం ఎడారులు, సముద్రాలు, భూమి గర్భానికే పరిమితం కాలేదుబీ వాటి ప్రభావం వాతావరణంలో రేడియోధార్మిక కణాలుగా వ్యాప్తి చెంది మానవ ఆరోగ్యం, పర్యావరణ సమతుల్యంపై తీవ్ర ప్రభావం చూపింది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకు 2,000కి పైగా అణుపరీక్షలు జరిగాయి. వీటిలో అమెరికా 1,030, సోవియట్ యూనియన్ 715, ఫ్రాన్స్ 210, బ్రిటన్ 45, చైనా 45, భారత్ 6, పాకిస్తాన్ 6, ఉత్తర కొరియా 6 పరీక్షలు జరిపాయి. ప్రతి పరీక్ష వాతావరణంలో విష రసాయనాలు, రేడియేషన్ విడుదల చేస్తూ జీవవైవిధ్యాన్ని ముప్పుకు గురిచేసింది. సంవత్సరాలుగా అణు పరీక్షల వ్యతిరేకంగా ప్రజల నిరసనలు ఉధృతమయ్యాయి. జపాన్‌లో అణుబాంబు బాధితులు, శాంతి కార్యకర్తలు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాలు నడిపారు. ఈ నేపథ్యంలో 1963లో అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్‌లు "పాక్షిక అణు పరీక్షా నిషేధ ఒప్పందం"పై సంతకం చేసి భూమి మీద, వాతావరణంలో, నీటిలో పరీక్షలను నిషేధించాయి. అయితే భూగర్భ పరీక్షలకు మాత్రం అవకాశం ఇచ్చారు. తదనంతరం 1996లో సమగ్ర అణు పరీక్షా నిషేధ ఒప్పందం రూపొందినా అది అమల్లోకి రాలేదు, ఎందుకంటే అణు శక్తివంతమైన కొన్ని దేశాలు దానిని అనుమోదించలేదు. అయినప్పటికీ, ఆ ఒప్పందం అంతర్జాతీయ రాజకీయాల్లో అణు నియంత్రణకు ఒక ప్రధాన పునాది వేసింది. భారతదేశం 1974లో "స్మైలింగ్ బుద్ధా" పేరిట మొదటి అణుపరీక్ష, 1998లో పోఖ్రాన్-×× పేరిట ఐదు అణుపరీక్షలు నిర్వహించింది. అయితే భారత్ ఎల్లప్పుడూ "ప్రథమంగా అణ్వస్త్ర వినియోగం చేయమని" స్పష్టంగా ప్రకటించింది. ఈ విధానం ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తుంది. అణు పరీక్షల ప్రభావం మానవ జీవితంలో అనేక కోణాలలో ప్రతిఫలించింది. భూగర్భ పరీక్షల వల్ల భూకంపాలు, భూగర్భ జలాల కలుషితం, నేల పాడైపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయి. సముద్ర పరీక్షలు సముద్ర జీవ సంపదపై ఘోర ప్రభావం చూపాయి. వాతావరణంలో వ్యాపించిన రేడియోధార్మిక కణాలు ఆహార శ్రేణిలోకి చేరి తరతరాల పాటు జన్యు వ్యాధులను సృష్టించాయి. వైద్యపరమైన పరిశోధనల ప్రకారం అణు పరీక్షల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలలో కేన్సర్, ల్యూకేమియా, థైరాయిడ్ వ్యాధులు అధికంగా కనిపించాయి. కజాఖ్‌స్తాన్ లోని సెమిపాలటిన్స్క్ ప్రాంతం, పసిఫిక్ మహాసముద్రం లోని బికినీ అటోల్ దీవులు, నెవాడా ఎడారి లాంటి ప్రాంతాలు ఈ విషాదానికి సాక్ష్యాలుగా నిలిచాయి. అంతర్జాతీయ అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం నేడు మనిషి అనుభవించిన దుర్ఘటనల జ్ఞాపకమే కాక భవిష్యత్తు పట్ల మానవజాతికి ఒక హెచ్చరిక. ఈ రోజు దేశాలు పరస్పరం నమ్మకం పెంపొందించుకొని, ఆయుధ పోటీకి బదులుగా శాంతి సహకారం వైపు నడవాలని గుర్తు చేస్తుంది. ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ శాంతి సంస్థలు, శాస్త్రవేత్తలు, పౌర సమాజం అన్ని వర్గాలు ఈ రోజు నాడు అణు పరీక్షల ముప్పును సవివరంగా చర్చించి ప్రత్యామ్నాయ



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# తెలుగు సాహితీ పితామహుడు



ఏదో ఒక రంగాన్ని ఎన్నుకుని అందులోనే జీవితాన్ని గడిపేవారు సామాన్యులు. కోరుకుని ఎన్నుకున్న రంగంలో నిరంతర కృషి సల్పుతూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే వారు అసామాన్యులు. కాలూనిన అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ, ఆయా రంగాల్లో పరిపూర్ణతను సాధించి, నిష్ణాతులై, ఒక ప్రత్యేక స్థానాన్ని పొందేవారే మహనీయులు. తెలుగు సాహిత్య లోకంలో చివరి కోవకు చెందిన మహనీయులు, మహామహులు వేటూరి ప్రభాకరశాస్త్రి. తెలుగు సాహిత్యానికి సక్రమమైన రూపం కల్పించి, ప్రజలందరికీ అందించే ప్రయత్నంలో తమ జీవితాలను ధారపోసిన మహనీయుల్లో అగ్రగణ్యులు వేటూరి. చరిత్రలో లభ్యమవుతున్న, మొట్ట మొదటిదిగా భావించ బడిన తెలుగు పదము "నాగబు" అని కనుగొన్నది ఆయనే కావడం విశేషం. "భాష అడవి వంటిది- కవిత ఉద్యానవనం వంటిది. ఉద్యానవన పెంపు సొంపులకు అరణ్య పరిశోధన అవసరమైనట్టే సుకవితకి భాషా పరిశోధన అవసరం" అని గట్టిగా నమ్మారు. చిన్నతనంలోనే సంపాదించుకున్న "శతావధాని వేటూరి ప్రభాకరశాస్త్రి" అనే గొప్ప పేరును తృణ ప్రాయంగా త్యజించి, తన జీవితానికి అర్థం పరమార్థం అవధానం కాదని, నిరంతర పరిశోధన అని నిర్ణయించుకుని, పరిశోధనకే అంకితమైన ధన్య జీవి వేటూరి. వేటూరి ప్రభాకరశాస్త్రి (ఫిబ్రవరి 7, 1888 – ఆగష్టు 29, 1950) తెలుగు కవి, భాష పరిశోధకులు, చరిత్రకారులు, రచయిత, విమర్శకులు, రేడియో నాటక రచయిత, తెలుగు, సంస్కృత పండితులు. వేటూరి కేవలం మేధావి మాత్రమే కాదు. తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలను పేర్చిన మేస్త్రీ. ఆయన రచయిత మాత్రమే కాదు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యులు. పన్నెండో ఏటే పరభాషలో కవిత చేసిన అనన్య సామాన్యులు. పిన్నవయసు శతావధాని. తెలుగు లిపి ప్రాచీనతకు ఆధారంగా దొరుకుతున్న మొట్టమొదటి తెలుగు పదం "నాగబు" గురించి వెలుగు లోనికి తెచ్చిందే వేటూరే కావడం విశేషం. తరువాత కాలంలో అది 'నాగబుద్ధి' అనే పేరులో చివరి అక్షరం మరుగై పోగా 'నాగబు' మాత్రమే శాస్త్రికి దొరికిందని పండితులు తేల్చారు. పదం ఏదయినా మన లిపి ప్రాచీనతను వెదకటానికి అది చాలా తోడ్పడిందనేది కాదన లేని వాస్తవం. ప్రభాకర శాస్త్రి 'నాగబు' తెలుగువారి చరిత్ర గురించిన కొత్తఆలోచనలకు దోహదపడింది అనేది సత్యం. తొలిసారిగా అన్నమయ్య ఉనికిని లోకానికి చాటి చెప్పింది కూడా ఆయనే. అయిదు శతాబ్దాలకు పైగా మరుగున పడిన పదకవితా పితామహుని గురించి తెలియని పరిస్థితుల్లో అన్నమయ్య జీవితం గురించి, ఆయన రచనల గురించీ ఎన్నో విశేషాలను శాస్త్రి వెలుగులోకి తెచ్చారు. తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన "అన్నమాచార్య చరిత్ర"ను పరిష్కరించి ప్రచురించారు. అన్నమాచార్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టి, ఆయన పదాలకు ప్రాచుర్యం కల్పించారు. సి.పి. బ్రౌను గురించి, తొలి తెలుగు కవయిత్రి తిమ్మక్కను గురించీ ఈ తరానికి తెలియ జేసింది ఆయనే. కాలగర్భంలో కలిసి పోతున్న తెలుగు సంస్కృతీ చరిత్ర పునరుద్ధరకోసం కంకణ ధారియై, దీక్షాదక్షులై సిద్ధి పొందిన తాపసి ఆయన. ప్రభాకరశాస్త్రి, కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరమున ఉన్న పెదకళ్ళేపల్లిలో శ్రీవత్స గోత్రజులైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు 1888, ఫిబ్రవరి 7 న జన్మించారు. ప్రభాకర శాస్త్రి ప్రాథమిక విద్య స్వగ్రామము లోనే నడిచింది. తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చుకొన్నారు. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేర్పించారు. 16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరారు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోద గోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ప్రభాకర శాస్త్రి చెప్పుకున్నారు. తన 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగు పండితునిగా రెండేళ్ళు పనిచేశారు. ఆ సమయములో మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండే వారు. ప్రభాకరశాస్త్రి, తెలుగులో అనేక కావ్యాలు రచించడముతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారు. ఆయన ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించారు. శృంగార శ్రీనాథం, క్రీడాభిరామం, బసవ పురాణం, రంగనాథ రామాయణం, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర, ప్రాచీనాంధ్ర శాసనములు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, రెడ్డిరాజులు, చాటుపద్య మణిమంజరి, అన్నమాచార్య కీర్తనలు, తొలి తెలుగు రచయిత్రి తిమ్మక్క, తొలి తెలుగు శాసనము... తదితరాలను ఈరోజు అందుబాటులో ఉంచడానికి వేటూరి కృషియే కారణం. తమిళ, కన్నడ భాషలతో బాగా పరిచయము ఏర్పరచుకొని, ఆండాళ్ రాసిన కొన్ని తమిళ పాశురాలను తెలుగులోకి అనువదించారు. మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో విస్తృత పరిశోధనలు చేశారు. అప్పటి వరకూ వెలుగులోకి రాని ఎన్నో తాళపత్రాలు, శాసనాలు, పుస్తకాలను పరిష్కరించారు. తాను ప్రచురించిన ప్రతి గ్రంథానికీ విపుల పీఠికా నిర్మాణం గావించారు. ముప్పయి సంవత్సరాలు మద్రాసులోనే ఉండి సాహితీ సరస్వతికి ఎనలేని సేవ చేశారు. శాస్త్రి సంస్కృత రూపకాలను తెలుగులోకి అనువాదం చేశారు. తెలుగు సాహితీ లోకంలో లబ్ధప్రతిష్ఠులు, పండితులు, పరిశోధకులు, ప్రాచీన వ్మాయ ప్రియులు అయిన వేటూరి ప్రభాకర శాస్త్రి తెలుగు దేశంలో బాల బాలికలు పాడే పాటలు, పలికే మాటలు, చెప్పుకునే కథలు కొన్నింటిని సేకరించి 'భారతి' (1930) లో 'బాలభాష' అనే పేరుతో ప్రచురించారు. ప్రభాకరశాస్త్రిని కవిగా, చరిత్ర పరిశోధకులుగా, శాసనపరిశోధకులుగా, ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా, సంస్కృత రూపకానువాదకర్తగా, తాళపత్ర గ్రంథ వివరణ రచయితగా, అన్నమయ్య సంకీర్తన సాహిత్యోద్ధారకులుగా, అన్నమాచార్య ఉత్సవాల ప్రథమ ప్రారంభకులుగా తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారు. ఆయన తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.

# తెలుగు మాధ్యమమే ముద్దు


ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృ భాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతుంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం (అధికరణం 350 ఎ), కొఠారీ కమిషన్ చెప్పింది. 2010లో భారత ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో వీలైనంత వరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్ధేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాష లోనే బోధన జరగాలి అని చెబుతోంది. అంతర్జాతీయ సంస్థలన్నీ- యునెస్కో, వరల్డ్ బ్యాంక్, వరల్డ్ డిక్లరేషన్ ఆన్ ఎడ్యుకేషనల్ ఫరాల్ (ఎఫ్ఎఫ్ఏ) జనరల్ అసెంబ్లీ లాంటి సంస్థలన్నీ పిల్లలకు ప్రాథమిక విద్యని మాతృభాషలో నేర్చుకునే హక్కుందని నిర్ధారించాయి. ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమం లోనే విద్యాబోధన చేసి 6వ తరగతి తరువాత ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండింటినీ కొనసాగిస్తే ఎవరికి ఇష్టమైన మాధ్యమంలో వాళ్ళు విద్యాభ్యాసం చేస్తారనేది అనేకమంది వాదన.




వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. ఆంగ్లమాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి- విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టి పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతా యని హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న తాజా మాజీ సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత తాజా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్ళు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.



## చట్టాల పై అవగాహన కల్పిస్తున్న న్యాయవాది శ్రీ పావని



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ బండారులంక లో మండల ప్రజా పరిషత్ ప్రత్యేక ప్రాథమిక పాఠశాల లో( ఎమ్ పి పి ఎస్ పి ఎల్)ఎలిమెంట్రీ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు చట్టాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన న్యాయవాది గుళ్ళపల్లి శ్రీ పావని. పావనీ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి విద్యార్థినీ కూడా చట్టాల పై చిన్ననాటి నుండి అవగాహన పెంచుకోవాలని ఆలా పెంచుకోడం వల్ల విద్యార్థులు సమాజంలో దైర్యంగా తిరగగలరని సమాజంలో తోటి వారి పట్ల ఎలా నడుచుకోవాలో తెలుసుకోగలరని విద్యార్థులు మానసికంగా దైర్యం గా ఉండగలరని చట్టాల పై అవగాహన పెంచుకోవడంలో ఉపాధ్యాలు తో పాటు తల్లి తండ్రులు ప్రోత్సహం కూడా అవసరమని శ్రీ పావనీ అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యాపకులు కూడా పాల్గొన్నారు

## రోగులు పట్ల అశ్రద్ధ వహించకండి...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** వైయస్ఆర్ క్వాలని టిడ్కో అపార్ట్మెంట్ వద్ద గల అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆశ్రయించే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి సూచించారు. గురువారం అక్కడ నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశంలో ఆమె పాల్గొని ఆసుపత్రి పరిస్థితులు, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. హాస్పిటల్‌లో ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, మెడికల్ ఆఫీసర్ వి భవాని, స్టాఫ్ నర్స్ సౌధామిని, హాస్పిటల్ సిబ్బంది దేవిక, గణేష్, నగేష్, కళ్యాణి, ధనబాబు తదితరులు పాల్గొన్నారు.

## కురసాలకు ఎమ్మెల్సీ తోట పరామర్శ....



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** తండ్రిని కోల్పోయి విషాదంలో ఉన్న మాజీమంత్రి కురసాల కన్నబాబును రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు గురువారం పరామర్శించారు. ఎమ్మెల్సీ అనంతబాబు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడులు కలిసి కన్నబాబు నివాసానికి వెళ్లి దివంగత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తండ్రి మరణం పట్ల విచారం వ్యక్తం చేసి కన్నబాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గోదావరిలో వ్యక్తి గల్లంతు? విస్తృతం గా పోలీసులు గాలింపు...



**కపిలేశ్వరపురం మండలం... విశ్వంవాయిస్ న్యూస్...** కపిలేశ్వరపురం మండలం, కేదార్లంక గ్రామ పంచాయితీ వీధి వారి లంకకు చెందిన పల్లిచిట్టియ్య (65) తాతపూడి లంక కు వెళ్ళాడు. తిరిగి రాలేదు. గోదావరి లో పడిపోయాడని అనుమానిస్తున్నారు.లంక లోకి వెళ్ళి ప్రమాదవశాత్తు గోదావరి ప్రవాహం లో కొట్టుకొని పోయి వుంటాడని స్థానికులు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న కపిలేశ్వరపురం తహసిల్దార్ శ్రీనివాస్ , రూరల్ సి ఐ దొరరాజు ఘటన స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల ను రప్పించి పడవల పై గోదావరి లో గాలిస్తున్నారు. ఎవరికైనా ఇతని గురించి ఆచూకీ తెలిస్తే అంగర ఎస్ ఐ 9440900770, మండపేట రూరల్ సి ఐ దొర రాజు 9440796537 నెంబర్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# కృతివెంటి పెర్రాజు పంతులు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన చైర్మన్ కి చిన్న విన్నపం

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో కృతివెంటి పెర్రాజు పంతులు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన చైర్మన్ గా నాయుడు మాస్టర్ మరియు సభ్యులుగా పలువురు పదవులు పొందటం తెలిసిందే. ముందు తరాలు వారికి విద్య అందితే భవిష్యత్తు బంగారంలా ఉంటుందని ఆనాడు కృతివెంటి పెర్రాజు పంతులు సుమారు 100 ఎకరాలు భూమి ధానం చేశారు.నాటి నుండి నేటి వరుకు అనేకమంది అదే విద్యాలయంలో విద్యను అభ్యశించి అత్యున్నత స్థానాలలో ఉన్నారనే విషయం తెలిసిందే. అలానే స్వాతంత్ర పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు కూడా ఇదే ప్రభుత్వ కాలేజీలో చదివిన చరిత్ర కలిగిన విద్యాదేవాలయం.అయితే అస్సలు విషయానికి వస్తే కృతివెంటి పెర్రాజు పంతులు కళాశాలకు రక్షణగా చుట్టూ వున్న గోడలపై అసభ్య కరమైన సినిమా వాల్ పోస్టర్లు స్థానిక ధియేటర్ యాజమాన్యం అంటీస్తున్నారు.ఇదే విషయం పై గతంలో విశ్వం వాయిస్ న్యూస్ పత్రికలో “కాలేజీ గోడలపై సినిమా వాల్ పోస్టర్లు “అనే వార్త ప్రచరించడం జరిగింది.కాని ఈ విషయంపై ఎవరు స్పందించక పోవడం అనేది అందరిని ఆలోచింపజేసింది. అయితే ఎవరు స్పందించలేదు అనే విషయం పక్కన పెడితే దియేటర్ యాజమాన్యం మాత్రం యాదవిధిగా గుడి,బడి తేడాలేకుండా తగ్గేదే లే అంటూ సినిమా వాల్ పోస్టర్లు అతికిస్తున్నారు.అదే కాలేజీ పక్కన,వెనుక అత్యున్నత మైన ప్రభుత్వ కార్యాలయాలు వున్నాయి.గత వైసీపీ ప్రభుత్వంలో పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారిలో కాలేజీ గోడకు మాజి మంత్రి గాంధీ బొమ్మ నిర్మించడం జరిగింది.ప్రభుత్వం మారి రామచంద్రపురం ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి పొందినా అక్కడ వున్న గాంధీ బొమ్మకు దండలు వేసి వెళ్తున్నారే గాని అక్కడ పక్కన వున్న కాలేజీ గోడలపై అసభ్యకరమైన



సినిమా వాల్ పోస్టర్లు తొలిగించాలని ఆదేశాలు ఇవ్వడం మరచిపోతున్నారు. కృతివెంటి పెర్రాజు పంతులు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన చైర్మన్ గా నాయుడు మాస్టర్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం అందరికి తెలిసిందే.ఈ కాలేజీ గోడలపై సినిమా వాల్ పోస్టర్లు తొలగించే విధంగా ట్రస్ట్ చైర్మన్ గా తొలి అడుగు వేయాలని,అలానే కాలేజీ గోడలు మీద గతంలో ఉన్నట్లు ప్రజల్ని ఆలోచింపజేసే విధంగా నీతి వాక్యాలు రాయించాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా %ఎ్రాజ% ప్రెసిడెంట్,విశ్వం వాయిస్ న్యూస్ తెలుగు దినపత్రిక రిపోర్ట్ పెయ్యల శ్రీనివాస్ ఒక ప్రకటనలో ట్రస్ట్ చైర్మన్ నాయుడు మాస్టర్ కు చిన్న విన్నపం చేశారు.అలానే కృతివెంటి పెర్రాజు పంతులు కాలేజీ గోడలపై సినిమా వాల్ పోస్టర్లు తొలగించి తన మార్క్ చూపించాలన్నారు.

# త్రాగునీరు వృధా.. అధికారులకు పట్టని వ్యధ

**రాయవరం,విశ్వ వాయిస్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి జల్ జీవన్ మిషన్ ద్వారా కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేసి, ప్రతి ఇంటికి పైపులు ఏర్పాటుచేసి త్రాగునీటి సరఫరా అందిస్తున్నప్పటికీ, ఆ సౌకర్యాలను సక్రమంగా అందేలా భాధ్యత లు నిర్వర్తించడం లో పంచాయతీ అధికారులు విఫలమవుతున్నారు. మండల కేంద్రమైన రాయవరంలో స్థానిక బస్టాండ్ కు ఎదురుగా ఉన్న మఠం వీధిలో కుళాయిలు పాడై విరిగిపోవడం , పైపులు పగిలి పోవడం తో భారీగా త్రాగునీరు వృధాగా పోతుంది, స్థానికులు వస్త్రాలు, చెక్కలు వంటివి కట్టి నీటి వృధాను ఆపేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారులకు పలుమార్లు పరిస్థితిని వివరించి, సమస్యకు పరిష్కారం చూపాలని కోరినా, తాత్కాలిక మరమత్తులు చేస్తున్నారే తప్ప, శాశ్వత పరిష్కార మార్గం చూపడం లేదని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. రహదారిని ఆనుకుని ఉన్న ప్రాంతంలోనే పరిస్థితి ఇలా ఉంటే మారుమూల ప్రాంతాల్లో ఇంకెంత నీరు వృధాగా పోతుందో.? అని పలువురు పరిస్థితిని చూసి



చర్చించుకుంటున్నారు. స్థానిక అధికారులు స్పందించి పైప్ లైన్ కు శాశ్వత మరమ్మతులు చేసి, కొత్త ట్యాప్ లు ఏర్పాటు చేయడం ద్వారా నీటి వృధాను అరికట్టాలని అధికారులను స్థానికులు వేడుకుంటున్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణలతో మహిళల్లో ఆత్మగౌరవం

**టూల్ కిట్లు, యూనిఫాంలు అందజేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇస్తున్నామని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు.మహిళలకు స్వయం ఉపాధి,ఆర్థిక పరిపుష్టి కల్పించే లక్ష్యంతో గురువారం రామచంద్రపురం జూనియర్ కళాశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఆర్ఎస్ఈటిఐ సౌజన్యంతో మహిళలకు 14 రోజులపాటు ఇవ్వనున్న జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశయం మేరకు మహిళా సాధికారతే లక్ష్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో ఇంటికో మహిళను పారిశ్రామికవేత్తలుగా చేయాలని కృషి చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినూత్న పథకాలు అమలు చేస్తున్నారని,ఆయన పిలుపు మేరకు మహిళలకు పలువృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి ఉపాధికి ఊతం ఇస్తున్నామన్నారు. ఇప్పటికే కుట్టు మిషన్ల శిక్షణ,బ్యూటీషియన్ కోర్సు,ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగుల తయారీ తదితర వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చామన్నారు. అపార అనుభవం ఉన్న శిక్షకులను తీసుకొచ్చి కోర్సు అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తున్నామన్నారు. ఇక్కడ తయారు చేసిన ఉత్పత్తులు లోకల్ గానే అమ్ముకునే వెసులుబాటు కల్పించేందుకు మంత్రి సుభాష్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. మహిళలు తయారుచేసిన బ్యాగులు రానున్న పుష్కరాల్లో అమ్మకాలు జరిగేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వర్మ,కాకినాడ జిల్లా ఎల్డిఎం ప్రసాద్,



ఆర్.ఎస్.ఇ.టి.ఐ డైరెక్టర్ శ్రీనివాస్,యు బి ఐ బ్రాంచ్ మేనేజర్ సునందిని తదితరులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపడుతున్న పథకాలు, అందిస్తున్న రుణాలు విపులంగా వివరించారు. రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ క్రింద మహిళలు శిక్షణ పొంది తమ జీవన ఉపాధిని మెరుగుపరుచుకోవాలన్నారు.మహిళలను ప్రోత్సహించేందుకు ముద్ర రుణాలు అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణకు వచ్చిన 35 మంది మహిళలకు ముఖ్య అతిథి వాసంశెట్టి సత్యం, అధికారుల చేతుల మీదుగా యూనిఫామ్, టూల్ కిట్లు (ముడి సరుకులు) అందజేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామన్నారు.ఈ సందర్భంగా శిక్షణకు హాజరైన మహిళలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ జ్యూట్ బ్యాగ్స్ తయారీ ఉచిత శిక్షణ తమ జీవనాధారానికి ఉపయుక్తంగా ఉంటుందని,మంత్రి సుభాష్ కు,ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# పార్టీ విస్తరించేది ఎలాగా..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024 ఎన్నికల పరిస్థితులు వేరు. 2029లో జరగబోయే పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఎందుకంటే 2024కు ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నడూ అధికారంలో ఉండలేదు. అదే సమయంలో ఆయనపై జనంలో కూడా బాగా హోప్స్ ఉన్నాయి. పవన్ కల్యాణ్ నీతి మంతుడు. నిజాయితీ పరుడు. రాజకీయాల్లో అవినీతి చేసి డబ్బులు సంపాదించాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ అదే నిజం. ఎందుకంటే ఆయన సినిమాల ద్వారానే తన ఆదాయాన్ని సంపాదించుకుంటారు. ఒక్క సినిమా చేస్తే చాలు పార్టీని ఏడాది పాటు నడపటానికి అవసరమైన డబ్బులు సమకూరుతాయి. అందులో పవన్ కల్యాణ్ కు, రాజకీయ నేతలకు మధ్య చాలా తేడా ఉంది. ఏదో చేయాలని మాత్రమే రాజకీయాల్లోకి వచ్చారు. వారసత్వంగానో లేక రాజకీయాల్లో పదవులు సంపాదించుకుని సొమ్ములు మూటగట్టుకుందామన్న ధ్యాస కూడా లేదు. తాను ఫీలయితే సొంత డబ్బులు అయినా ఇచ్చి ఆ సమస్యకు పరిష్కారం చూపడంలో ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ముందుంటారు. అటువంటి పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా జోడీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తుందని ఆశించారు. అయితే అనేక కారణాలు ఆయన కాళ్లకు బ్రేకులు వేశాయనే చెప్పాలి.ఎందుకంటే గత పధ్నాలుగు నెలల నుంచి పవన్ కల్యాణ్ తనకు బాధ్యత అప్పటించిన మంత్రిత్వ శాఖలో విజయం సాధించినప్పటికీ, ఉప ముఖ్యమంత్రిగా మాత్రం ఆశించిన రీతిలో పనితీరు లేదన్నది ప్రజాభిప్రాయంగా వినిపిస్తుంది. ఏ విషయంలోనూ కూటమి ప్రభుత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు తప్పని చెప్పే పనికి దూరంగా ఉంటుండటంతో కొంత పవన్ ఇమేజ్ రాజకీయంగా డ్యామేజీ అయిందనే చెప్పాలి. అయితే పవన్ కల్యాణ్ అంటే నేటికీ అభిమానమున్న జిల్లాలు కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి. అక్కడ కూడా 2024 ఎన్నికల కంటే ముందున్న పరిస్థితులకు భిన్నంగా మారాయి. అయినా రెండు జిల్లాల్లోనే నేటికీ పవన్ కల్యాణ్ పార్టీ బలంగా ఉండటంతో మిగిలిన జిల్లాల్లో బలహీనంగా ఇప్పటికీ కొనసాగుతుండటంతో రానున్న ఎన్నికల నాటికి పవన్ రంగంలోకి దిగి మార్చకపోతే మరింత దిగజారే అవకాశాలున్నాయన్నది సుస్పష్టం.జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 30వ తేదీన విశాఖపట్నంలో జనసేన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పార్టీకి చెందిన వేలాది మంది కార్యకర్తలు హాజరుకానున్నారని సమాచారం. ఈ సమావేశం ద్వారా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారు.

## విద్యతోనే పేదరికం నిర్మూలన.

**ఎంబిబిఎస్ సీటు సాధించిన దినేష్ కు రూ.50 వేలు ఆర్థిక సాయం.**




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని విద్యతోనే పేదరిక నిర్మూలన జరుగుతుందన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానంతో ప్రతి ఒక్కరూ విద్యలో ఉన్నతులు కావాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కోరారు.అయినవిల్లి మండలం నేదునూరు పెదపేటకు చెందిన నామాడి శ్రీనివాస్ కుమారుడు దినేష్ నీట్ లో మంచి ర్యాంకు వచ్చి ఎంబిబిఎస్ సీటు సాధించాడు.ఈ సందర్భంగా గురువారం అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన దినేష్ ను రమణారావు సత్కరించారు.దినేష్ కు రమణారావు దుశ్శాలువా కప్పి అభినందించి ప్రోత్సహకంగా రూ. 50 వేలు చెక్కును రమణారావు దినేష్ కు అందించి మరింత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరెళ్ళ రామకృష్ణ,పరమట రాజశేఖర్,గంటా లక్ష్మీ ప్రసాద్,షేక్ బాబ్జి,ఎన్.శ్రీనివాస్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నల్లా పవన్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అమలాపురం కి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు నల్లా పవన్ కుమార్ నియమితులయ్యారు. గురువారం పార్టీ అధిష్టానం నుంచి వచ్చిన లిస్టులో ఆయన పేరు ఉంది. ఆయన ఇప్పటి వరకు జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గా పని చేశారు. రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సారథ్యంలో డా.బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి రాష్ట్ర పదాధికారిగా నల్లా పవన్ కు చోటు దక్కింది. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాజ్యసభ ఎంపీ పాకా సత్యనారాయణ, మాజీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు, జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా , రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకరన్, పలువురు పార్టీ నాయకులు అభిమానులు నల్లా పవన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్షేమ,ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రెడ్డి అనంత



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** బీ.సీ, సంక్షేమ,ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో వెనకబడిన తరగతుల సంక్షేమ కార్పొరేషన్, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రెడ్డి అనంత కుమారి. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ , మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ , కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందం , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి శుభ్రమణ్యం కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఒలింపిక్ మెడల్స్ ఆవిష్కరణ స్కూలుకు మెడల్స్ సర్టిఫికెట్స్ పంపిణీ



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని 22 మండలాలలో గల ప్రభుత్వ పాఠశాల నందు మండలానికి మూడు చప్పున 66 పాఠశాలలు ఎంపిక చేసి ఆయా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆగస్టు 29 క్రీడా దినోత్సవం సందర్భంగా వాలీబాల్ క్రీడ నందు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ ద్వితీయ బహుమతులను అమలాపురం కిమ్స్ హాస్పిటల్స్ చైర్మన్ చైతన్య రాజు , మేనేజింగ్ డైరెక్టర్ రవికిరణ్ వర్మ సౌజన్యంతో ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడ శరత్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకొలను బాబు, పప్పుల శ్రీరామ చంద్రమూర్తి ఎస్ వి నాయుడు, గోలకోటి నారాయణ రావు, ఎరుబండి చంటి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పప్పుల శ్రీరామ్ చంద్ర మూర్తి,పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులు 2000 మందికి మెడల్స్ సర్టిఫికెట్లను ఆయా పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు తో కలసి ఇవ్వనున్నారు

## ఘనంగా యేసురాజు జన్మదిన వేడుకలు



**విశ్వం వాయిస్ - కాజులూరు** కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ నాయకులు గుబ్బల యేసురాజు జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల కేకులు కట్ చేసి ఆయన వేడుకలు జరుపుకున్నారు. ఈ మేరకు పలువురు నాయకులు, కార్యకర్తలు యేసురాజుకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన్ని పూలదండలు, దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టేకుముడి సత్యనారాయణ, టీడీపీ నాయకులు దంగేటి గౌరీశంకర్, వెంకటరమణ, బోమిడి సోమాలమ్మ, వి ధరణి, తోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ మేధావుల ఫోరం కార్యదర్శిగా కొడమంచిలి హరీష్ కుమార్



**ఆలమూరు, విశ్వంవాయిస్:** వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం పెనికేరు గ్రామానికి చెందిన కొండమంచిలి హరీష్ కుమార్ ని నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ జర్నలిస్టుగా గుర్తింపు పొందిన హరీష్ వైఎస్ఆర్ పార్టీ సానుభూతి పరుడిగా ఉన్నారు. తనకు ఈ పదవ రావడానికి సహకరించిన జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ కోసం పాటుపడతారని ఈ సందర్భంగా హరీష్ కుమార్ తెలిపారు.

## డీఎస్సీ 2025 అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన



**గొల్లప్రోలు,విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 2025 డీఎస్సీలో అర్హత పొందిన ఉపాధ్యాయుల ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యాశాఖ అధికారులు పరిశీలించారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన అభ్యర్థుల సర్టిఫికెట్లను విద్యాశాఖ అధికారులు 25 బృందాలుగా ఏర్పడి పరిశీలించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ మాట్లాడుతూ ఇది కేవలం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన మాత్రమేనని, త్వరలోనే సెలక్షన్ లిస్ట్ విడుదల చేస్తారని తెలిపారు. ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను స్కూల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, జిల్లా అబ్జర్వర్ మువ్వా రామలింగం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం దాదాపు సగం మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయ్యిందని, శుక్రవారం మిగిలిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడి జి.నాగమణి,పలువురు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడారికి కీలక పదవి తెలుగు తమ్ముళ్ల ఫైర్

**విశాఖపట్టణం :** అడారి ఆనంద్ కుమార్.. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు. కాషాయ కండువా కప్పుకున్న ఆరు నెలల్లోనే? అది కూడా ఎలాంటి సంఘ్ బ్యాక్గ్రౌండ్ లేకుండా రాష్ట్ర స్థాయి కీలక పదవి లభించడం కమలదళంలో కొత్త ట్రెండ్. ఇప్పుడీ పరిణామం బీజేపీ కంటే టీడీపీ వర్గాల్లోనే ఆసక్తికరమైన చర్చకు తెరతీసింది. కారణం, రాజకీయంగా చెక్ పెట్టేందుకు జరిగిన ప్రయత్నాలను లాబీయింగ్ ద్వారా తిప్పికొట్టడంలో ఆనంద్ సక్సెస్ అవ్వడమేనంటున్నారు. టీడీపీతో ఆడారి ఫ్యామిలీది మూడున్నర దశాబ్దాల అనుబంధం. ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు విజయ విశాఖ కో ఆపరేటివ్ డెయిరీ చుట్టూ తిరుగుతుంటాయి. ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేసేది టీడీపీ హైకమాండ్ అయినా తెరవెనుక వ్యూహాలను అమలు చేసి పార్టీకి విజయాలను అందించడంలో విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ అడారి తులసీరావుది కింగ్ మేకర్ ఇమేజ్. మాడుగుల, చోడవరం, పెందుర్తి, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో రైతులు, పాల డెయిరీ సంఘాలతో ఉన్న నెట్ వర్క్ కారణంగా? అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఆయన

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్ ను రద్దు చేయాలి

**జాతీయ బి.సి. ప్రజా సంక్షేమ సంఘం ఫౌండర్ మరియు అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు.**

**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్.** కాకినాడ జిల్లా, చిడిగ గ్రామంలోని జయ చంద్ర నివాస్ లో జరిగిన పాత్రికేయ సమావేశంలో జాతీయ బి.సి. ప్రజా సంక్షేమ సంఘం ఫౌండర్ మరియు అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వర రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న %జుఔ (జుఙశీఅశీఎఱష్ఞ్రశ్రీఎ ఔఋవతీ ాావఞఱశీఅం%) రిజర్వేషన్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం అమలు చేస్తున్న రిజర్వేషన్ వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఈ నిర్ణయం మారిందని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కులకు భంగం కలిగిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు ఏర్పాటయ్యాయని, కానీ ఆ ఆత్మను కేంద్రం విస్మరించిందని గూడూరి వెంకటేశ్వర రావు స్పష్టం చేశారు. %జుఔ% రిజర్వేషన్‌ను వెంటనే నిర్మూలించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. బి.సి. మహిళలు సమాజంలోని అన్ని రంగాలలో వెనుకబడరని, ఉద్యమాలలో ముందుకు రావలసిన అవసరం ఉన్నదని భావించి, కాకినాడ పట్టణానికి చెందిన వాసంశెట్టి దుర్గ మంగా తాయారు ని జాతీయ బి.సి. ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేయబడినవి. ఈ నియామకం 23-08-2025 నుండి అమల్లోకి వస్తూ రెండు సంవత్సరాలపాటు కొనసాగును. ఆమె తన బాధ్యతలను సంఘ నిబంధనల ప్రకారం నిర్వర్తించి, బి.సి. మహిళల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు . గూడూరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లు గత 40 ఏళ్లుగా పార్లమెంట్ లో ప్రవేశపెట్టబడినప్పటికీ, బి.సి. మహిళలకు ప్రత్యేక కోటా లేకపోవడం వల్ల అది ఆమోదం పొందలేకపోయింది. ఆ సమయంలో ఉత్తర ప్రదేశ్ నుంచి ములాయంసింగ్ యాదవ్, బీహార్ నుంచి శరద్ యాదవ్ ఈ



బిల్లును వ్యతిరేకించి నిలిపివేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఇద్దరు మహానేతలు ఇప్పుడు స్వర్గస్తులయ్యారు. ప్రస్తుతం ఆ నేతలు లేకపోవడంతో, బిల్లును అడ్డుకునే పరిస్థితి లేకుండా పోయింది. దాంతో ఈ బిల్లు అగ్రవర్ణ మహిళలకు మేలు జరిగే విధంగా ఆమోదం పొందింది. కానీ, దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరు ఈ బిల్లును బి.సి. మహిళల హక్కులను దెబ్బతీయడమేనని భావించి వ్యతిరేకిస్తున్నారు. జనగణనలో సమగ్ర కుల గణన చేయాలని దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాలు ఆందోళన చేస్తున్నారు. మరలా కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలుపుతూ 2027లో చేస్తానని చెప్పడాన్ని గూడూరి వెంకటేశ్వరరావు తప్పుపట్టారు. 2018లో అనాటి కేంద్ర హెూంశాఖ రాజనాథ్ సింగ్ సమగ్ర కుల గణన చేస్తానని చెప్పి చేయలేకపోయారని ఆయన గుర్తు చేశారు. 2027లో సమగ్ర కుల గణన చేస్తారన్న మాటలు ప్రజలు నమ్మడం లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను %-% బి.సి.లకు రక్షణ చట్టం తీసుకురావడం, స్థానిక సంస్థల రిజర్వేషన్లను 50 శాతం పెంచడం, 50 సంవత్సరములకే ఎస్సీ బీసీలకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయడం %-% ఇప్పటివరకు చేయలేకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే అమలు చేయాలని గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని గూడూరి వెంకటేశ్వరరావు కోరారు.

# వికలాంగులు పింఛన్లు తొలగించి మాపొట్ట కొట్టొద్దు





**ఆర్.డీ.ఓ కార్యాలయం వద్ద వికలాంగుల ధర్నా**
**తొలగించిన పెన్షన్ లను పునర్దించాలి**
**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు**

ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వేలాది మంది వికలాంగులు,వృద్ధులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. పింఛన్ల జాబితాలను ఒక్కసారిగా కత్తిరించి, అనేక మందికి క్రమం తప్పకుండా రావాల్సిన పింఛన్లు ఆపివేయడం క్రూరమైన చర్య. ఇది వికలాంగుల హక్కులపై దాడి వేసినట్టేనని రామచంద్రపురం ఆర్.డీ.ఓ కార్యలయం ఎదుట గురువారం వికలాంగుల సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పింఛన్ హక్కు మాకెందుకు కత్తిరింపు ?, పించన్ తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,నిర్లక్ష్యపు నిర్ణయాలు వెనక్కి తీసుకో,హక్కులను కాపాడండి అంటూ నినాదాలు చేశారు. అనంతరం దివ్యాంగుల హక్కుల వేదిక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు, దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు ముత్యాల పోసి కుమార్ మరియు వారికి మద్దతుగా పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ, బీ.సీ.వై పార్టీ బర్ల శ్రీనివాస్ యాదవ్, తదితరులు నాయకులు మాట్లాడుతూ పింఛన్ రద్దుతో వృద్ధులు, వికలాంగులు,ఒంటరి మహిళలు రోడ్డున పడ్డారని,సరైన ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండా పింఛన్లు ఆపడం క్రూరమైన నిర్ణయమని అన్నారు. 3,000 పింఛన్ మొత్తాన్ని 6000 రూపాయలకు కి పెంచితే దివ్యాంగుల కూటమి ప్రభుత్వ నాయకులకు పాలాభిషేకం చేశారని. 15 నెలల తిరగక ముందే అనర్హత పేరుతో లక్ష మందికి పైగా దివ్యాంగుల పెన్షన్ తొలగించడం అన్యాయం అన్నారు. దివ్యాంగులకు శాతాన్ని బట్టి ప్రభుత్వాలు పెన్షన్లు, సంక్షేమ పథకాలు,బ్యాక్ లాక్ పోస్టులు ఇస్తున్నారని. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం నుండి బయటకు పోవడానికి కుట్ర పూరితంగా అనర్హత పేరుతో అర్హత కలిగిన దివ్యాంగులను తొలగించిందని. దివ్యాంగుల ఎక్కడ పెన్షన్ రాదో భయంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. 90 శాతం వారికి 40 శాతం,50 శాతంగా వేశారని,50 శాతం వారికి 30 శాతం,40 శాతం గా వేసి 6 వేల నుండి 15 వేల రూపాయలు రాకుండా చేసారని ఆవేదన వ్యక్తం చేశారని. 2010నుండి దివ్యాంగులకు సదరన్ ద్వారా డాక్టర్స్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని. డాక్టర్స్ ఇచ్చిన సర్టిఫికెట్లు మీద ప్రభుత్వానికి నమ్మకం లేక రాష్ట్ర వ్యాప్తంగా జి.ఓ నెంబర్ 36 తెచ్చి 8లక్షల పెన్షన్ లకు 1 లక్ష 50 వేల పైగా ఎన్టీఆర్ భరోసా సంక్షేమ పెన్షన్ తొలగించడం దుర్మార్గం అన్నారు. కాలు,చేతులు, కళ్ళు లేక మంచం మీద, వీల్ చైర్ మీద ఆధారపడి బతుకుతున్న దివ్యాంగుల పెన్షన్ తొలగించడం సిగ్గుచేటు అన్నారు. 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం వివక్ష గురి చేయడం నేరమని,పెన్షన్ తొలగించిన కూటమి ప్రభుత్వంపై,డాక్టర్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తొలగించిన పెన్షన్ ఇచ్చే వరకు పోరాటం ఆగదని అన్నారు. ప్రతి నెల 1 న పింఛన్ లు సమయానికి అందేలా చూడాలని. కొత్త అర్హులందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న వికలాంగుల కుటుంబాలు, వృద్ధులు పింఛన్ రద్దు వల్ల ఎదుర్కొంటున్న కష్టాలను వివరించి కన్నీటి పర్యంతమయ్యారు. బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,పింఛన్ రద్దు నిర్ణయాన్ని రద్దు చేస్తూ అందరికీ పింఛన్లు పునరుద్ధరించాలని ఆర్.డీ.ఓ అఖిల ప్రియ కు లేఖ సమర్పించారు. అలానే దివ్యాంగులకు రీ వెరిఫికేషన్ లో తీవ్ర అన్యాయం జరిగిందని. పాత పర్సంటేజ్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే జిల్లావ్యాప్తంగా నిరసనలు తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం నియోజకవర్గ దివ్యాంగుల హక్కుల వేదిక మహిళా నాయకురాలు సత్య. ఉమాదేవి,దుర్గాదేవి. నాగలక్ష్మి,సత్తిబాబు,నూకరాజు,మల్లికార్జున్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత వాహన దారులకు జెకెసి ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజనాలు

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** గత కొన్ని రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణ ప్రభావంతో ఏజెన్సీ మండలాల్లో తో సహా సరిహద్దు రాష్ట్రాలైన ఒరిస్సా ఛత్తీస్గడ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లతో భారీ వర్షాలు కురవడంతో జాతీయ రహదారులపై వరద నీరు చేరి రహదారులు మూసుకుపోయాయి. చింతూరు మీదుగా ఒరిస్సా కు వెళ్లే జా తీయ రహదారి కుయుగూరు వద్ద వరద నీటితో ముంపుకు గురికావడంతో భారీ సంఖ్యలో వాహనాలు రహదారిపై నిలిచిపోయాయి. గత రెండు రోజులుగా రోడ్లపై నిలిచిపోవడంతో చట్టిజాతీయ రహదారి 30 వద్ద వందల సంఖ్యలో లారీలు నిలిచిపోవడంతో డ్రైవర్లు ఆహారం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు లారీ డ్రైవర్లను గమనించి జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ వెంటనే తన సిబ్బందితో భోజనాలను వండించి ఆటోలో ఒరిస్సా రహదారిపై ఉన్న లారీ డ్రైవర్లకు అలాగే చట్టి జాతీయ రహదారిపై నిలిచిపోయిన లారీ డ్రైవర్లు అందరికీ ఉచితంగా భోజనాలు ట్రస్ట్ ద్వారా అందజేసి ఆకలిని తీర్చినారు. ఆయుర్వేద వైద్యం తో పాటుగా అన్నదాతగా ప్రజల్లో జమాల్ ఖాన్ నిలిచినారు. ప్రతి ఏటా జరిగే వరదల సమయంలో జాతీయ రహదారులపై చిక్కుకున్న లారీ డ్రైవర్లకు భోజనాలు వండించి



స్వయంగా సిబ్బంది చేత అందజేయడం జరుగుతుంది. లారీ డ్రైవర్లు జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా చేసిన సేవా కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, సభ్యులు అబ్రార్ ఖాన్, రియాజ్, అజీజ్, ఎస్కే సమీర్, యాకుబ్ పాషా, పాల్గొన్నారు.

## జనసేన విశాఖ సభా వేదికకు "అల్లూరి" పేరు హర్షణీయం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** " సేనతో సేనాని " పేరుతో విశాఖపట్నంలో గురువారం నుంచి 30 తేదీ వరకూ నిర్వహిస్తున్న జనసేన పార్టీ కార్యకర్తల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల వేదికైన ఇందిరా ప్రియదర్శిని స్టేడియానికి మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం అందరూ గర్వించ దగిన విషయమని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు, జిల్లా టెలీ కమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ తమ సంఘం తరఫున హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్వదేశం నుంచి విదేశీ పాలకులను శాశ్వతంగా వెళ్ళగొట్టి భారతీయులను విదేశీ దాస్య శృంఖలాల నుంచి విముక్తులను చేయటానికి ఒక నాటి బ్రిటీష్ పాలకులపై పోరాటానికి అల్లూరి సీతారామరాజు సమర శంఖం పూరించింది విశాఖ మన్యం ప్రాంతం నుంచే కావడంతో ఇదే విశాఖలో జరుగుతున్న జనసేన సభల వేదికకు అల్లూరి స్ఫూర్తిగా అల్లూరి సీతారామరాజు సభా ప్రాంగణంగా నామకరణం చేసి ఈవిధంగా అల్లూరిపై తనకున్న అభిమానాన్ని జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ప్రకటించుకోవడం సముచిత నిర్ణయం అన్నారు. గిరిజన ప్రజల హక్కులు, స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిపై సలిపిన పోరాటంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజని అటువంటి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టిన వేదిక నుండి జనసేన పార్టీ అధ్యక్షులు కొణెదల పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు పార్టీ భవిష్యత్తుపై దిశానిర్దేశం చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. అదే విధంగా నేడు సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై జనసేన పార్టీ శ్రేణులు కూడా అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేయాలని, 28 నుండి 30 తేదీ వరకు జరిగే ఈ రాష్ట్ర కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి మెత్తం కార్యకర్తలు అందరూ హాజరై విజయవంతం చేయాలని శంఖవరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు, జిల్లా టెలికం టెలీకమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ ఆ ప్రకటనలో కోరారు.

## రాష్ట్ర ఎస్సీసెల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా సోమాలమ్మ మంత్రి సుభాష్ కి కృతజ్ఞతలు



**విశ్వం వాయిస్-కాజులూరు** రాష్ట్ర ఎస్సీసెల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా కాజులూరు మండలం గొల్లపాలెం ధనలక్ష్మి పేటకు చెందిన బోమిడి సోమాలమ్మ ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన సోమాలమ్మని రాష్ట్ర స్థాయి పదవికి ఎంపిక చేయడం పట్ల కాజులూరు మండల దళిత సంఘ నాయకులు, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్బంగా సోమాలమ్మ మాట్లాడుతూ టీడీపీ కోసం పడ్డ కష్టాన్ని గుర్తించి తనకు మంచి గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేస్తానని పేర్కొన్నారు.

## విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి




**విశ్వం వాయిస్- కాజులూరు** విద్యుత్ భారాలు, ట్రూ అప్ చార్జీలు,పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు వేస్తుందని, వీటికి వ్యతిరేకం గా ప్రజలు ఉద్యమం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్సులు ఎం రాజశేఖర్, వళ్ళు రాజబాబు పిలుపునిచ్చారు. కాజులూరు మండలం, శీల్లంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలతో కలిసి విద్యుత్ బారాలకు వ్యతిరేకం గా ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టట్టారు. స్మార్ట్ మీటర్లు రద్దు, సెకి ఒప్పందం రద్దు చేయాలని, ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వేయబోయే మరో చార్జీలు భారాలు కు వ్యతిరేకంగా ఆగష్టు 28 ప్రతిజ్ఞ దినం పాటించినట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్ వద్దు అంటే మీ ఇంటికి బిగించరు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే మరొకప్రక్క స్మార్ట్ మీటర్లు బిగించే కార్యక్రమం కొనసాగిస్తుందని వారు విమర్శించారు. 2000 సంవత్సరం ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా బషీర్బాగ్ లో జరిపిన దమనకాండలో మరణించిన సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి మరణం, వారి త్యాగం గుర్తు చేసుకుని విద్యుత్ భారాలకు వ్యతిరేకం గా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతుల మహాలక్ష్మి, బుడితి ప్రభాకరరావు, మోకన సత్యనారా యణ, పోతుల వెంకటరమణ, చీకిరిమిల్లి సత్యనారాయణ, పోతుల లక్ష్మీదుర్గ, చెల్లి మావుల్లమ్మ, మోకన మంగ తదితరులు పాల్గొన్నారు





# ప్రేమ సహజమైన మానవ అవసరం

డా. హిప్నో పద్మా కమలాకర్

టీనేజ్ ప్రేమ, మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన





**హైదరాబాద్,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రేమ సహజమైన మానవ అవసరమని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు అన్నారు. బాగా లింగంపల్లి మైనారిటీ గురుకుల్ స్కూల్ లో స్కూల్ హెచ్ ఎం.వాణిశ్రీ, లయన్స్ క్లబ్ 320ఎ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9,10వతరగతి విద్యార్థులకు టీనేజ్ ప్రేమ – మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పద్మ కమలాకర్ మాట్లాడుతూ మనిషి పుట్టిన తరువాత ప్రేమ కోరుకోవడం సహజమని తెలిపారు.కానీ, టీనేజ్ వయస్సులోని ప్రేమ వేరన్నారు.ఆ వయసులో హార్మోనల్ మార్పులు, వ్యక్తిత్వ శోధన, కొత్త అనుభవాలు ఎక్కువ ప్రభావం చూపుతాయన్నా రు. టీనేజ్ వయస్సు లో హార్మోన్ల మార్పు వల్ల "ఆకర్షణ" బలంగా పని చేస్తుందని చెప్పారు. నేను ఎవరు? "నా జీవితానికి అర్థం ఏమిటి?" అనే ప్రశ్నలకు సమాధానం వెతికే దశ టీనేజ్ అన్నారు. ఆలోచించకుండా భావోద్వేగాల మీదనే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రేమ పేరుతో వచ్చే మానసిక సమస్యలు స్ట్రెస్ అండ్ (ఆందోళన) బ్రేకప్ లేదా తిరస్కరణ కలిగితే డిప్రెషన్‌కు దారితీస్తుందని తెలిపారు. చదువుల మీద ఫోకస్ తగ్గి భవిష్యత్తు పై నెగటివ్ ఇంపాక్ట్ పడుతుందన్నారు.అతను,ఆమె లేకుండా నేను జీవించలేను" అనే భావనతో ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందన్నారు. స్నేహితులు, కుటుంబాన్ని దూరం పెట్టి ఒకరిపైనే దృష్టి పెట్టడంతో నిన్ను నీవు మరచిపోతావని చెప్పారు. సరైన మార్గంలో ఉంటే టీనేజ్ లవ్ కేరింగ్ నేర్పిస్తుందన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెరిగి, సెల్ఫ్ అవగాహన పెరుగుతుందన్నారు. సెల్ఫ్-అవేర్నెస్ పెంచుకవాలని సూచించారు. ప్రేమ అనేది చదువులు, కుటుంబం, కెరీర్‌కి వ్యతిరేకం కాదని అన్నారు.ప్రేమ సమస్యలుంటే సైకలాజిస్టు లేదా నమ్మకమైన పెద్దల నుండి కౌన్సెలింగ్ తీసుకోవడం మంచిదన్నా రు.టీనేజ్ ప్రేమను పూర్తిగా తప్పు అనడం కరెక్ట్ కాదని , భావోద్వేగాన్ని అర్థం చేసుకుంటే అది మానసిక ఆరోగ్యం, భవిష్యత్తు రెండింటినీ నాశనం చేస్తుందని చెప్పారు. ప్రేమ అనేది జీవితంలోని ఒక భాగం మాత్రమే, జీవితమే కాదు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హెచ్.ఎం. కె.వాణిశ్రీ , లయన్స్ క్లబ్ సభ్యులు జయశ్రీ ,జి.లక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చక్కని ప్రశ్నలు అడిగిన విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. మిమ్మల్ని మీరు ఎలా ప్రేమించుకోవాలో విద్యార్థులతో టెక్నిక్స్ ను ప్రాక్టీస్ చేయించారు.

# యధావిధిగా అంగన్వాడీ ఆన్లైన్ వర్కులు



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** ఆగస్టు 4వ తేదీన ఐసిడిఎస్ కు అంగన్వాడీ కార్యకర్తలు ఆన్లైన్ వర్క్ నిలిపివేసి ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు వెనక్కి ఇచ్చేసి తరువాత ఐసిడిఎస్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ సెక్రెటరీ యూనియన్లతో జాయింట్ మీటింగ్ జరిపి కొన్ని సమస్యలు పరిష్కారం చేశారని మరి కొన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని రాతపూర్వక హామీ ఇచ్చారని ఆగస్టు 28 నుండి తిరిగి ఫోన్లు తీసుకుని ఆన్లైన్ వర్క్ చేయాలని ప్రభుత్వం కోరడంతో గురువారం అంగన్వాడి కార్యకర్తలు ఫోన్లు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు సి.హెచ్.మాణిక్యంబ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. సుందర్ బాబు మాట్లాడుతూ మినీవర్కర్స్ 4687మినిసెంటర్లు మెయిన్ సెంటర్ మార్చి వారికి వర్కర్లు వేతనం 11500 ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంతకరించిందన్నారు మరియు ఆసెంటర్లో 4687మంది హెల్పర్లు కొత్తగా నియమిస్తారనీ అంగన్వాడీ లకు పెన్షన్ పంపిణీని నిలుపదలచేస్తు సర్కులర్ ఇచ్చారని గ్రాట్యూటీ జీవో మార్పు చేయాలని కోరిన ప్రతిపాదనని 1972 గ్రాడ్యుటి అమలు చేయడానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని హెల్పర్ల ప్రమోషన్ కు సంబంధించి నిర్దిష్టమైన గైడ్లెన్స్ వారం రోజుల్లో తయారుచేసి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు పోను సమస్యలు పరిష్కారం కోసం నెల రోజుల్లో 5జి నెట్ తో కొత్త ఫోన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అందరూ ఈరోజు నుండి ఆన్లైన్ వర్క్ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయగలిగినంత చేయాలని రాష్ట్ర కమిటీ తెలియజేసినదన్నారు.అంగన్వాడీలకు వెంటనే వేతనాలు పెంపుదల సంక్షేమ పథకాలు అమలు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే మరో పోరాటం చేస్తామని హెచ్చరించారు హెచ్చరించారు ఈ కార్యక్రమానికి ఎన్ శాంతకుమారి బి.శ్రీదేవి బి.రమాదేవి సి.హెచ్.వి.బ్రహ్మమ్మ ఏ సీతారత్నం ఆర్ చైతన్య సిహెచ్ గన్నేమ్మ నాయకత్వం వహించారు

# 92వ దేవీచౌక్ దసరా ఉత్సవాల రాట ముహూర్తం ఘనంగా

హిందూ భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

పాల్గొన్న మాజీ ఎంపీ మార్గాని భరత్,మేడపాటి షర్మిలారెడ్డి, పంతం కొండలరావు







**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాజమండ్రి స్థానిక దేవిచౌక్ 92వ శ్రీ బాలా త్రిపుర సుందరిదేవి అమ్మవారి దసరా ఉత్సవాల ఏర్పాట్ల కోసం శ్రీదేవి ఉత్సవ కమిటీ బత్తుల రాజరాజేశ్వరరావు ఆధ్వర్యంలో ధ్వజారోహణ మహోత్సవాన్ని గురువారం ఉదయం 11:03 నిమిషాలకు శాస్త్రీయుక్తం గా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు),మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రుడా మాజీ చైర్ పర్సన్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి పాల్గొని కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. తొలుత దేవీచౌక్ ఆలయ ప్రధాన అర్చకులు దొంతంశెట్టి కాళహస్తి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బత్తుల రాజరాజేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఆకుల వెంకటేశ్వరరావు తదితరులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం హిందూ భక్తుల మనోభావాలను గౌరవిస్తూ వినాయక చవితి పందిళ్ళకు,త్వరలో జరగనున్న దసరా ఉత్సవాల పందిళ్ళకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. దీని కోసం ప్రభుత్వంపై రూ.25 కోట్లు భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలిపారు.దేవీచౌక్ లో విజయదశమి ఉత్సవాలను 92 ఏళ్ళుగా ఘనంగా నిర్వహిస్తున్నారని ఆయన ఉత్సవ కమిటీకి కొనియాడారు. దేవీచౌక్ లో ఏటా ఎంతో వైభవంగా విజయదశమి ఉత్సవాలు జరుగుతాయని,ఒకప్పుడు ఈ ఉత్సవాల్ల భాగంగా జరిగే నాటక ప్రదర్శనలు తిలకించేందుకు దూరప్రాంతాల నుంచి కూడా తరలివచ్చేవారని, నేటికీ ఆ నాటక ప్రదర్శనల కు డిమాండ్ తగ్గలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ దేవీచౌక్ ఉత్సవాలు ప్రతియేటా మాదిరిగా ఈ ఏడాది కూడా విజయవంతం కావాలని, అమ్మవారు ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాల తో ఉండాలని ఆకాంక్షించారు.ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బత్తుల రాజేశ్వరరావు మాట్లాడుతూ 92 ఏళ్ళుగా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని,ఈ ఏడాది సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 4 వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ,మాజీ పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్,ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గంధం భైరవ స్వామి,ఆకులు వెంకటేశ్వరరావు సెక్రటరీ అల్లక సత్యనారాయణ, ట్రెజరర్ బత్తుల ఈశ్వరరావు,మల్లిబాబు మరియు సహచర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పరీక్షలలో విద్యార్థులు మాస్ కాపీయింగ్.

– ప్రజా సంఘాల ఆందోళన.



**కాకినాడ రూరల్. విశ్వం వాయిస్.** కాకినాడ రంగారాయ మెడికల్ కాలేజీ (ఆర్ఎంసి) లో జరుగుతున్న జి ఎన్ ఎం ఎగ్జామ్స్ లో మాస్ కాపీయింగ్ జరిగింది.పబ్లిక్ గా స్లిప్లు పెట్టి ఎగ్జామ్స్ లు రాస్తున్న విద్యార్థులు.విద్యార్థుల దగ్గరడబ్బులు తీసుకుని మాస్ కాపీయింగ్ చేయిస్తున్న ఆర్ఎంసి ఉపాధ్యాయులు. ఇంత జరుగుతున్న రంగరాయ మెడికల్ కాలేజ్ కి సంబంధం లేదు, అంత జిజిహెచ్ వారిదే అంటున్న రంగరాయ మెడికల్ కాలేజ్ యాజమాన్యం ఇదంతాఉపాధ్యాయులసమక్షంలోనే జరుగుతుందని, విద్యార్థుల భవిష్యత్తులతో ఆడుకుంటున్న వీళ్ళ మీద ప్రభుత్వం చట్టం పరంగా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు ఆందోళన.

## భాస్కరనగర్ లో ఘనంగా తొలి ఏడాది గణేష్ ఉత్సవాలు ప్రారంభం

గణపతిని దర్శించుకున్న ఎస్సీ కమిషన్ చైర్మన్, మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నగర ప్రముఖులు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:**





స్థానిక సి.టి.ఆర్.ఐ, భాస్కరనగర్ బాలాంజనేయ స్వామి గుడి రోడ్డులో భాస్కర నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది నుంచి ఇక్కడ గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.12 అడుగుల వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. భాస్కరనగర్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మరుకుర్తి రవియాదవ్, ఎం హరి బెనర్జిల నేతృత్వంలో తొలి ఏడాది ఉత్సవాలకు అత్యంత ఘనంగా ఏర్పాట్లు చేశారు. హరి బెనర్జి దంపతులు పీటలపై కూర్చొని తొలిపూజ జరిపించారు. రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్,ఎమ్మెల్సీ సోము వీర్రాజు, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కె.ఎస్ జవహర్, యువ నాయకుడు జక్కంపూడి గణేష్, పెందుర్తి అభిరామ్,రాజనగరం సిఐ వీరయ్య గౌడ్ తదితరులు స్వామి వారిని దర్శించుకొని, ఆశీస్సులు అందుకున్నారు. విఘ్నాలను తొలగించే గణనాధుడు ప్రజలను చల్లగా చూడాలని కోరుకున్నారు. నిర్వాహకులు మరుకుర్తి రవి యాదవ్,హరి బెనర్జి, మరుకుర్తి నరేష్ యాదవ్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ భాస్కరనగర్ లో ఈ ఏడాది నుండి గణేష్ ఉత్సవాలను ప్రారంభించామని, ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తొమ్మిది రోజుల పాటు గణనాధునికి ప్రతి రోజు ప్రత్యేక పూజలతో పాటు, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికమిటీ డైరెక్టర్ కోట్ల కిషోర్,మాజీ కార్పొరేటర్లు అజ్జరపు వాసు,కురగంటి సతీష్, ఈశ్వరి,రాచపల్లి ప్రసాద్, బిజేపి నాయకులు నర్సిపల్లి హారిక, తగరం సురేష్, కాలెపు సాయిరామ్, వివిధ పార్టీలకు చెందిన అంకం గోపి,అజ్జరపు రమేష్, గోడి మోజస్, పురంశెట్టి ప్రసాద్ నాయుడు,గుదే రఘు నరేష్,సిటిఆర్ ఐ బాసి, ఉత్సవ కమిటి కోటిబాబు, అనిల్, గోవిందు,అడబాల రాజు, ఇంజు, ఆర్ కె నాయుడు, షేక్ మదీన, ప్రకాష్, బాబ్జి, సత్యరాజ్, హరి యాదవ్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

## సీతానగరంలో గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం గ్రామంలో శ్రీ బాల గణపతి యూత్ ఉత్సవ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు జనసేన పార్టీ నా సేన కోసం నావంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు బత్తుల వెంకట లక్ష్మి కి అడుగడుగునా హారతులతో స్వాగతం పలికారు. రాజానగరం నియోజకవర్గం లో ఉన్నటువంటి అన్ని కుటుంబాలకు విజయాల్ని ప్రసాదించాలని, అందరూ ఆనందంగా, సుఖ సంతోషా లతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగా లని ఆ స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొవ్వూరులో విద్యుత్ చార్జీల వ్యతిరేకంగా నిరసనలు



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను కదిలించిన ఆగస్టు 28, 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లకు 25వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ సిపిఎం కొవ్వూరు శాఖ ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహం సెంటర్ నందు గురువారం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్ బాదుడు తగ్గిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి మీకు మేము అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలోనే సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై 15,485 కోట్ల అదనపు భారంగా చేసిందని 2019-24 సంవత్సరాల్లో వినియోగించుకున్న విద్యుత్ పై మరో 12.717 కోట్ల ట్రూ అప్ చార్జీలు వేయడానికి రంగం సిద్ధం చేసిందని విద్యుత్ సుంకాన్ని యూనిట్ కి 6 పైసల నుండి రూపాయికి పెంచుతూ చట్టబద్ధత కల్పించిందని స్మార్ట్ మీటర్లతో స్మార్ట్ గా దోపిడీకి పూనుకుంటుందన్నారు. ప్రీపెయిడ్ పద్ధతిలో ముందుగానే బిల్లులు వసూలు చేయడం మీటర్ కయ్యే ఖర్చును ప్రజల నుండి దశలవారీగా వసూలు చేయడం సమయాన్ని బట్టి అధిక చార్జీలు వసూలు చేయడం ద్వారా కొత్త రకం దోపిడీకి కూటమి ప్రభుత్వం ఉంటుందని ఈ భారాలతో పరిశ్రమలు వ్యాపారులు కూడా నష్టపోతారని అన్నారు అభివృద్ధి మందగిస్తుందని ఉపాధి కోల్పోతరని విద్యుత్ ఉద్యోగుల ఉపాధి భద్రతకు కూడా ముప్పు వాటిల్లుతున్నది ఈ సంస్కరణల ప్రమాదకర విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు స్మార్ట్ మీటర్లు విద్యుత్ బిల్లులకు వ్యతిరేకంగా ప్రజానికం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పడాల గంగాధర్ రావు, దగ్గు అశోక్, కె.వీరబాబు, వై.ఈశ్వరరావు, పి.జగన్నాథం, అప్పలనాయుడు, ఏ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ గణపతిని దర్శించుకున్న నగర ప్రముఖులు

ప్రత్యేక పూజలు నిర్వహించిన రౌతు,శివరాముడు,షర్మిలా రెడ్డి తదితరులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 23వ వార్డు నందివాడవారి వీధిలోని శ్రీ వజ్ర గణపతి ఆలయ మందిరం శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని పలువురు నగర ప్రముఖులు, నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. మాజీ ఎమ్మెల్యే,రుడా మాజీ చైర్మన్, రౌతు సూర్యప్రకాశరావు,ఏపీఐఐసి మాజీ చైర్మన్ శిఘాకొళపు శివరామ సుబ్రహ్మణ్యం,రుడా మాజీ చైర్ పర్సన్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి,మాజీ కార్పొరేటర్లు పొలసానపల్లి హనుమంతరావు,పోలు విజయలక్ష్మి,బళ్ళ సత్యవతి,బొంత శ్రీహరి,ప్రసాదుల హరినాథ్,మానే దొరబాబు,గాండ్ల తెలకుల కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ సంకిస భవాని ప్రియ, రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ చైర్మన్ దొండపాటి సత్యంబాబు, యలమర్తి బాబు తదితరులు పాల్గొన్నారు. వారందరికీ శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ తరపున చందా సత్రం మాజీ చైర్మన్,మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ సాదర స్వాగతం పలికి కండువాతో సత్కరించారు.కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,వాకచర్ల భరత్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

## మంచి మనసున్న మనిషి స్నేహపాత్రుడు నటుడు సుమన్

– స్వర్ణాంధ్రలో సుమన్ పుట్టినరోజు వేడుకలు

– గొడుగులు,పేదలకు అన్నసమర్పణ చేసిన స్వర్ణాంధ్ర



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ సినీనటుడు స్వర్ణాంధ్ర సేవా సంస్థ గౌరవ సలహాదారు సుమన్ జన్మదిన వేడుకలు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెల్పింగ్ హాండ్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ అనూప్ జైన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అనూప్ జైన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిత్యాన్నదానం, మరియు వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేయడం ద్వారా అనేక ఉపయోగకరమైన సేవలు నగరవాసులకు అందిస్తుందని అనూప్ కుమార్ జైన్ ప్రశంసించారు. లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ సుమన్ గత 27 సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర సేవలో పాల్గొంటూ సహకారం అందిస్తున్నారని రాంబాబు తెలిపారు. మంచి మనసున్న మనిషి స్నేహపాత్రుడు సుమన్ జన్మదినోత్సవ సందర్భంగా 120 మందికి 25 వేల రూపాయల విలువైన గొడుగులు పంపిణీ చేశామని, సుమారు వెయ్యి మందికి అన్నసమర్పణ అందించామని రాంబాబు తెలిపారు.స్వర్ణాంధ్ర సేవా సంస్థకు సహకారం అందిస్తున్న దాతలు, స్నేహితులకు రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు . తొలిత వృద్ధులతో కలిపి రాంబాబు సుమన్ పుట్టినరోజు కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో దువ్వాడ రాజా,స్వామి, కుమారి,సింధు,దివ్య, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆరోగ్యానికి సంజీవనిలా సీఎం సహాయనిధి

**లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల...**

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** పేదవాడి ఆరోగ్యానికి సంజీవనిలా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం గోరంట్ల వారి కార్యాలయం నందు ధవలేశ్వరం గ్రామానికి చెందిన గనగళ్ళ శ్రీలత(చంటి పాపకు) ఎల్.ఓ.సి 7,00,000/- రూపాయలు, పాతూరి అక్షశ్రీ 3,00,000/- రూపాయలు, దేవదాసి లిషిత 79,704/- రూపాయలు,నీలి సూర్యకాంతం 1,60,000/- రూపాయలు, సాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన లాలం పైడిరాజుకు 3,90,000/- రూపాయలు, గండిమేను మహిమ కుమార్ కు 43,014/- రూపాయలు, కంటిపూడి ఏడుకొండలు 42,833/- రూపాయలు, కడియపు సవరం గ్రామానికి చెందిన గల్లా దుర్గకు 2,00,000/- రూపాయలు, కడియం గ్రామానికి చెందిన కంచర్ల వీర వెంకట దుర్గాప్రసాద్ 57,950/- రూపాయలు, మాధవరాయుడుపాలెం గ్రామానికి చెందిన సుంకర శ్రీనివాసరావు 35000/- రూపాయలు, మురముండ గ్రామానికి చెందిన సారాకుల



వెంకట్రావుకు 30,786/- రూపాయలు, వీరవరం గ్రామానికి చెందిన ఉగ్గిన అజయ్ కు 23,400/- రూపాయలు, 16వ డివిజన్ కు చెందిన సుర దుర్గకు 71,993/- రూపాయలు, మొత్తం కలిపి 13 మంది లబ్ధిదారులకు 21,34,680/- లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ విద్య, వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ, పేదవాడి ఆరోగ్య రక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం నూతన విధానాలను అవలంభీస్తుందని అన్నారు. నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు సిఫార్సు చేసిన మెడికల్ బిల్లులను, ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేసి వీలైనంత తొందరగా వారికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో అనేక మంది పేదల ప్రాణాలు కాపాడేందుకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారు దాతృత్వంతో కోట్లాది రూపాయలు సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్నారని అన్నారు. ధవలేశ్వరం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టుకొమ్మలు పడి మృతి చెందిన పాతూరి అక్షర శ్రీ కుటుంబానికి మూడు లక్షల రూపాయలు, గాయాల పాలైన దేవదాసి నిషితకు 80 వేల రూపాయలు, మంజూరు చేసినందుకు చంద్రన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందూరి అప్పారావు, పుక్కళ్ళ రాజు, అంబటి శ్రీను, దేవల్ల రాంబాబు,వట్టికూటి దత్తుడు సావాడ శ్రీనివాస్ రెడ్డి,ఆళ్ల ఆనందరావు, ఎర్రమోతు ధర్మరాజు, బత్తిని ఏడుకొండలు, నాల రమేష్,దొడ్డి బాబ్జి, సింగవరపు సత్య నారాయణ,సుబ్బాయమ్మ, వరగోగుల వెంకటేశ్వర రావు, నిచ్చిన కోళ్ళ సత్తిబాబు, ఎమ్మెస్సార్ శీను, చౌడాడ లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన వేదికపై తామరాడ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా పెద్దాపురం రామారావుపేటలోని ఏ.సీ.టి. సైన్స్ సెంటర్ వేదికగా కిర్లంపూడి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తామరాడ పదవ తరగతి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఉదయం సెషన్‌లో రసాయన సమీకరణాలు, చర్యలకు సంబంధించిన ప్రయోగాలు విజయవంతంగా చేయగా మధ్యాహ్నం ఆమ్లాలు క్షారాలు లవణాలపై ప్రయోగాలు జరిపి శాస్త్రపరమైన అవగాహన పెంచుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థి నవీన్ పాములు ఎదురైనప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై విలువైన సూచనలు అందించారు.వర్క్‌షాప్‌లో ఆ పాఠశాల గణిత ఉపాధ్యాయులు పరమేశ్వరరావు పాల్గొన్నారు. విద్యార్థులకు అల్పాహారం అందజేయడంలో మిషన్ అన్నపూర్ణ సహాయనిధి వ్యవస్థాపకుడు రాజేష్‌కుమార్ ప్రత్యేక సహకారం అందించారు.

## గణేష్ నిమజ్జనంపై జిల్లా ఎస్పీ మార్గదర్శకాలు తప్పనిసరి పాటించాలి





జగ్గంపేట సి.ఐ వై.ఆర్.కె శ్రీనివాస్ కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగ్గంపేట సర్కిల్ పరిధిలో గణేష్ నిమజ్జనం సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా జగ్గంపేట సి ఐ వై ఆర్ కె మాట్లాడుతూ జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి పోలీస్ స్టేషన్ల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, గణేష్ ఉత్సవాలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన మార్గదర్శకాలు వివరంగా తెలియజేశా రు. నిమజ్జన ప్రదేశాల్లో గుంపులు ఎక్కువగా చేరే అవకాశం ఉండడంతో, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతలు లోపం లేకుండా డ్యూటీలు నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గణేష్ కమిటీ సభ్యులు, మహిళా పోలీస్ సిబ్బంది, బందోబస్తు డ్యూటీలో ఉన్న సిబ్బందితో సమన్వయం కోసం మూడు పోలీస్ స్టేషన్ల వారీగా ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు రూపొందించారు. ఈ గ్రూపుల ద్వారా ఫీల్డ్ స్థాయిలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం చేరే అవకాశం ఉందని తెలిపారు.నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, ర్యాలీల నిర్వహణ, శాంతిభద్రతల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలాగే, మహిళా భద్రతపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎక్కడైనా అనుచిత చర్యలు చోటు చేసుకుంటే కఠినంగా వ్యవహరించాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని ఎస్సై లు తాము డ్యూటీలో ఉన్న సిబ్బందికి మార్గదర్శకాలు ఇచ్చి, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేసి గణేష్ నిమజ్జనం విజయవంతంగా జరగేలా చూడాలని చెప్పారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపం ఏర్పాటు చేసిన జ్యోతుల అనీష్ నెహ్రూ

**దర్శించుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** విఘ్నాలను తొలగించి, ఐశ్వర్యం, ఆనందం, సంతోషం ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సౌభాగ్యం విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మనవడు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తనయుడు అనీష్ నెహ్రూ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం కేఎల్ఎం షాపింగ్ మాల్ పక్కన లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాలు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ నవరాత్రి మహోత్సవాలకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరై విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పీల మహేష్,



బో దిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, బద్ది సురేష్, బొడ్డేటి సుమన్, అడపా తాతాజీ, అడపా అబ్బాయి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హాస్టల్లో రాగింగ్ పేరుతో హింసించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి

**విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు డిమాండ్**



**తాళ్ళరేవు,విశ్వంవాయిస్:** రాజమండ్రి మోరంపూడి శ్రీ చైతన్య పాఠశాల మలికిపురం మండలం శంకరగుప్తం గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థిని గుర్రం ప్రసాద్ పై సహచర విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో తీవ్రంగా గాయపరిచిన పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సంఘటనను దాచిపెట్టిన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ,పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఏడుకొండలు డిమాండ్ చేశారు. సీసీ కెమెరాలు పోగొట్టారని అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి విద్యార్థి గుర్రం ప్రసాద్ ఫిర్యాదు చేస్తే పాఠశాలలో అసాంఘిక చర్యలు పాల్పడుతున్న కొంతమంది విద్యార్థులు అతనిపై ఐరన్ బాక్స్ తో పొట్ట భాగం చేతులపై విచక్షణ రహితంగా వాతలు పెట్టడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజులు గడుస్తున్నా కనీసం పాఠశాల యాజమాన్యం విద్యార్థికి ఏం జరిగిందని తెలుసుకునే ప్రయత్నం కూడా చేయకపోవడం అత్యంత బాధాకరమని ఉన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ర్యాగింగ్ డ్రగ్స్ విద్యార్థులకు అవగాహన సదస్సులు పెట్టాలని డిమాండ్ చేశారు .ఎంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు.

# ఒంటరి మహిళకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ సాయం

**సాంబమూర్తి నగర్, విశ్వం వాయిస్ న్యూస్ డెస్క్** కాకినాడ సాంబమూర్తి నగర్ కు చెందిన టి.పళ్ళంరాజు పేద కుటుంబానికి చెందిన వాడు. అతను గత కొన్నేళ్లుగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ ఉన్నారు. వృద్ధాప్యంలో ఉన్న అతను భార్యను పోషించడమే కష్టమైంది. ఈ విషయాన్ని స్థానికులు కొంత మంది సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ దృష్టికి తీసుకు వచ్చారు. ఆయన వెంటనే స్పందించి ఏడాది కాలంగా పళ్ళంరాజు, అతని భార్య రత్నం కుటుంబ పోషణకు వారి ఇంటికే నేరుగా నిత్యావసర సరుకులను తీసుకువెళ్ళి అందజేస్తూ ఉన్నారు. ఇలా కొనసాగుతున్న క్రమంలో దీర్ఘ కాలిక వ్యాధితో బాధపడుతున్న పళ్ళంరాజు ఈ ఏడాది జూలై 3 న మరణించాడు. వృద్ధురాలైన అతని భార్య రత్నం ఒంటరి జీవనం సాగిస్తున్నది. ఈ దయనీయ పరిస్థితిని గమనించి, ఆమె ఉదర పోషణ నిమిత్తం రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరఫున రత్నానికి ఆమె ఇంటి వద్దనే ఫౌండేషన్ సభ్యులు మంగా వెంకట శివరామకృష్ణ, కృష్ణవేణి సమక్షంలో గురువారం అందజేశారు. అంతే గాకుండా ఇకపై కూడా ఆమెకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఆమెను ఆదుకుని సాయం అందించేందుకు కృషి చేస్తానని సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ తెలిపారు.




# రామచంద్రపురం గంగవరం మండలాల్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలి








**గొల్లపాలెంలో విద్యార్థుల భారీ ప్రదర్శన సంఘీభావం తెలిపిన నాయకులు**

**విశ్వం వాయిస్- కాజులూరు** రామచంద్రపురం నియోజకవర్గ అఖిల పక్ష జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసీ) ఆధ్వర్యంలో కాజులూరు మండలం గొల్లపాలెంలో కాజులూరు జంక్షన్ నుండి మార్కెట్ సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం, కే గంగవరం మండలాలను కాకినాడ జిల్లాలో విలీనం చేయాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జెఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బి.సిద్ధూ, శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల కరెస్పాండంట్ చెల్లుబోయిన రాంబాబు తదితరులు మాట్లాడారు. అమలాపురం పార్లమెంట్ బీసీ నాయకులు కడలి రాంపండు, స్థానిక సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, బాబురావు, సొసైటీ అధ్యక్షులు తోట కృష్ణ, బీజేపీ నాయకులు పోతుల వీరబాబు తదితర నాయకులు ర్యాలీకి మద్దతు పలికారు. ఇప్పటికే కాజులూరు మండలాన్ని కాకినాడ జిల్లాలో చేర్చిన సందర్భంలో త్వరలోనే రామచంద్రపురం, కే గంగవరం మండలాలను కూడా కాకినాడ జిల్లాలో విలీనం చేయాలంటూ కాజులూరు మండల నాయకులు సంఘీభావం ప్రకటించారు. వడ్డే చిన్న వీరబాబు, పెట్టా కృష్ణ మూర్తి, అంగర శ్రీను గౌడ్, మైనార్టీ నాయకులు ఎంఆర్ షాజహాన్ పీడీఎస్ యూ నాయకులు వానపల్లి నాగరాజు, కరుపోతు నవీన్ , బల్ల ఈశ్వరరావు, మాధురి స్వీట్ స్టాల్ దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత మత్తు పదార్థాల రవాణా వ్యక్తులు అరెస్టు




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 26వ తేదీ సాయంత్రం సమయంలో రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని హుకుంపేట గ్రామం కుంబకోణం కాఫీ షాప్ సమీపంలో నిషేధిత మత్తు పదార్థాల రవాణా జరుగుతున్నట్లు బొమ్మూరు పోలీస్ స్టేషన్‌కు అందిన సమాచారం మేరకు ఎస్.ఐ రాజులపాటి అంకారావు సిబ్బందితో కలిసి తక్షణమే సోదాలు నిర్వహించామని ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఐ రాజులపాటి అంకారావు వివరాలు తెలుపుతూ..ఈ సోదాలో ఎ-1అమన్ పాండే,వయసు 23 సంవత్సరాలు, హుకుంపేట గ్రామానికి చెందినవాడు, విశాఖపట్నానికి చెందిన ఎ-2 మండపాటి తేజస్వి వర్మ, వయసు 26 సంవత్సరాలు వారిని పట్టుకుని, తనిఖీ చేయగా వారి వద్ద నుండి సుమారు 18 గ్రాముల మెత్ డ్రగ్, క్రిస్టల్ పౌడర్ రూపంలో) విటి విలువ రూ.90,000/-, క్యాష్ రూ.1,07,720/-, రెండు మొబైల్ ఫోన్లు, చిన్న గ్లాస్ పైప్,గ్యాస్ లైటర్, నల్లరంగు బ్యాగ్ స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాన్ని వారు బెంగళూరులోని ఎ-3గా చందన్ రాజ్ నుండి కొనుగోలు చేసి,స్థానికంగా ఎ-4 సాండీ మరియు ఇతరులకు అధిక ధరకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. దీనిపై బొమ్మూరు పోలీసులు క్రైమ్ నెంబర్.286/2025 యుఎస్ 8(సి) రెడ్ విత్ 20(బి)(2)(బి),22(బి), 27(ఏ) రెడ్ విత్ 29(1) ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారంగా కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు విక్రయంపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని,ఈ విధమైన అక్రమ కార్యకలాపాలలో నిమగ్నమయ్యే ఎవరైనా కఠిన శిక్షార్హులవుతారని ప్రజలకు హెచ్చరించడం జరిగింది.

## పుష్కర్ ఘాట్ లో పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

- అఖండ గోదావరి ప్రాజెక్ట్ డిజైన్ తో ఎలాంటి నష్టం లేదు
- పుష్కర్ ఘాట్ లో ఏ ఆలయానికి ఇబ్బంది రాదు
- ఆలయాలకు మరింత శోభాయమానం రానుంది
- రెండు వంతెనల వ్యూ పాయింట్ కి విఘాతం కలగదు.



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్ట్ వలన పుష్కర్ ఘాట్ లో ఏ ఆలయానికి ఇబ్బంది రాదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేసారు. అందుచేత ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన అన్నారు. అఖండ గోదావరి అభివృద్ధి పనులను టూరిజం డిపార్ట్మెంట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో అలాగే కాంట్రాక్టర్ తో కలిసి గురువారం ఉదయం స్థానిక పుష్కర ఘాట్ లో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ రివర్ ఫ్రంట్ పనుల వలన గట్టుమీద ఉన్నవిగ్రహాలను ఏవిధంగా యూనిఫార్మ్ గా పెట్టాలని నిర్ణయించామో అలాగే పుష్కర్ ఘాట్ లో కూడా ఏ ఆలయానికి, ఏ వృత్తిదారునికి ఇబ్బంది లేకుండా మరింత శోభాయమానంగా తీర్చిదిద్దుతారని అన్నారు. అలాగే మొదటి, మూడవ రైలు వంతెనల మధ్య గల వ్యూ పాయింట్ కి కూడా ఈ ప్రాజెక్ట్ వలన ఎలాంటి విఘాతం కలగదని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు. దీనిపై సోషల్ మీడియాలో వస్తున్న అపోహల గురించి ఆందోళన చెందనవసరం లేదని ఆయన అన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండానే ప్రాజెక్ట్ డిజైన్ చేసారని ఆయన చెప్పారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, టూరిజం, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## కాట్రావులపల్లిలో 20 లక్షల రూపాయలతో మంచినీటి పథకం ప్రారంభోత్సవం

**గ్రామంలో జబర్దస్త్ ఫ్రేమ్ సందడి**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ప్రజల త్రాగునీటి అవసరాల కోసం ఎన్ ఆర్ ఐ రాజేష్ కల్లేపల్లి సమకూర్చిన మంచినీటి పథకాన్ని గురువారం సాయంత్రం జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది టీం,రాజేష్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు.గ్రామంలో ప్రజలు త్రాగునీటి కోసం దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు రూ.20 లక్షలు కల్లేపల్లి రాజేష్ సొంత నిధులు సమకూర్చి త్రాగునీరు అందించేందుకు బోరును ఏర్పాటు చేసి ఏగులమ్మ తల్లి గుడి వద్ద ఉన్న వాటర్ ట్యాంకుకు అనుసంధానం చేశారు.ఈ సందర్భంగా హైపర్ ఆది మాట్లాడుతూ కాట్రావులపల్లిలో ఏ సమస్య వచ్చినా ఒకటే పరిష్కారం మన కల్లేపల్లి రాజేష్ అన్నారు. సాఫ్ట్వేర్ సమస్య వస్తే ఒక ఇంజనీర్ ఉంటాడు, ఒంటికి సమస్య వస్తే ఒక డాక్టర్ ఉంటారు,అదేవిధంగా కాట్రావులపల్లి గ్రామానికి ఏదైనా సమస్య వస్తే మన రాజేష్ మన కల్లేపల్లి రాజేష్ ఉంటారని హైపర్ ఆది అన్నారు.ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి గ్రామ సర్పంచ్ పిట్ట సుగుణ రావు,బూరుపూడి మాజీ సర్పంచ్ పాఠం శెట్టి సూర్యచంద్ర, సుంకర సీతారామయ్య,కంటే రామారావు,కల్లేపల్లి రాజేష్ తల్లి అచ్యుతం,కల్లేపల్లి రాజేష్ బావగారు శంకర్, అక్క జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండాలి

ఇంటర్నెట్ డెస్క్

సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉన్న సమాజాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, అందుకే ప్రతి భారతీయ కుటుంబం ముగ్గురు పిల్లలు ఉండేలా చూసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. జనాభా స్థిరీకరణతోపాటు క్షీణతను నిరోధించడానికి ఇది దోహదపడుతుందన్నారు. ఆరెస్సెస్ వందేళ్లు పూర్తిచేసుకున్న నేపథ్యంలో దిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన మత మార్పిడిలు, చొరబాట్లు, హిందూ-ముస్లిం ఐక్యత, పలు రాష్ట్రాల్లో భాషా వివాదాలు వంటి అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపాతో ఎటువంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.

**ముగ్గురు పిల్లలు..**

"సరైన వయసులో వివాహం చేసుకోవడం, ముగ్గురు పిల్లల్ని కనడం అనేది తల్లిదండ్రులకు, పిల్లలకూ ఆరోగ్యకరం. జనాభా పెరుగుదల ఓ వరమైనప్పటికీ.. కొంత భారమే. అందరికీ ఆహారం సహా అన్ని వసతులు అందించాలి. జనాభా నియంత్రణ విధానం




ఉన్నది అందుకే. ముగ్గురికంటే ఎక్కువ పిల్లలు ఉండకుండా జాగ్రత్త పడాలి. తద్వారా పెంపకంలో ఇబ్బందులు రావు. ఈ వాస్తవాన్ని అంగీకరిస్తూ ముగ్గురు పిల్లలు ఉండేలా కొత్త తరాలు చూసుకోవాలి" అని భాగవత్ పేర్కొన్నారు.

**మహిళలకు సురక్షితమైన నగరాల్లో విశాఖ**

**మత మార్పిడిలు ఆందోళనకరం..**

జనాభా సమతుల్యత సమస్యను ప్రతి దేశం ఎదుర్కొంటోందని మోహన్ భాగవత్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మతమార్పిడిలు ఆందోళన కలిగిస్తున్నాయన్న ఆయన.. కొన్ని వర్గాల వారు కూడా ఇది మంచిది కాదని చెబుతున్నారన్నారు. చొరబాట్ల గురించి మాట్లాడుతూ.. డీఎన్ఏ ఒకటే అయితే అనుమతి తీసుకొని దేశంలోకి రావచ్చన్నారు. అక్రమంగా వస్తేనే సమస్యలు వస్తాయని చెప్పారు. చొరబాట్లను ప్రభుత్వాలు కొంతవరకే అడ్డుకోగలవని, వీరికి ఉపాధి కల్పించకుండా సామాన్యులు కూడా ప్రభుత్వాలకు సాయం చేయొచ్చన్నారు.

**భాజపాతో విభేదాల్లేవ్..**

భాజపా కోసం ఆరెస్సెస్ నిర్ణయాలు తీసుకుంటుందనేది వాస్తవం కాదని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. భాజపా విధానపరమైన నిర్ణయాల్లో ఎటువంటి జోక్యం ఉండదని స్పష్టం చేశారు. తాను పదవీ విరమణ చేస్తానని ఎన్నడూ చెప్పలేదని, ఎవరినీ 75ఏళ్లకే రిటైర్ కావాలనీ చెప్పలేదన్నారు. తాను జీవితంలో ఎప్పుడైనా రిటైర్ కావచ్చని, సంఘ్ కోరుకున్నంత కాలం పని చేసేందుకు సిద్ధమేనన్నారు.

# జిన్‌పింగ్..ముర్ము..మోదీ !

## రహస్య లేఖతో మెరుగుపడ్డ భారత్ - చైనా సంబంధాలు

న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌ల కొరడా ఝళిపిస్తున్న వేళ ఓ లేఖ భారత్-చైనాల సంబంధాలను మలుపుతిప్పింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఓ లేఖ రాశారు. భారత్‌తో సంబంధాలను మెరుగుపర్చుకోవాలనే ఆకాంక్షను ఆయన అందులో వ్యక్తం చేశారు. లేఖను రాష్ట్రపతి ముర్ము ప్రధాని మోదీకి అందజేశారు. భారత్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి తమకు ఈ విషయం తెలిపినట్లు బ్లూమ్‌బర్గ్ తాజా కథనంలో పేర్కొంది. అమెరికాతో కుదుర్చుకున్న ఎలాంటి ఒప్పందమైనా అది అంతిమంగా చైనా ప్రయోజనాలకు హానికల్గిస్తుందని జిన్‌పింగ్ ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేసినట్లు వెల్లడించింది. ద్రౌపదీ ముర్ముకు మార్చిలో జిన్‌పింగ్ ఒక లేఖ రాసినట్లు రెండు దేశాల మీడియాల్లోనూ వచ్చింది. అయితే, ఆ లేఖ ఇదేనా అనే విషయం స్పష్టం కాలేదు. అనంతర పరిణామాల్లో రెండు దేశాలు తమ మధ్య సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు పలు చర్యలను ప్రకటించాయి. కైలాస్%-%మానస సరోవర్ యాత్ర మార్గాన్ని భారత తీర్థయాత్రికుల కోసం చైనా తెరవగా చైనా పర్యాటకుల కోసం భారత్ వీసాల జారీని ప్రారంభించింది. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సేవలు సైతం మొదలయ్యాయి. మార్చిలో జిన్‌పింగ్ రాసిన లేఖ తర్వాత, ట్రంప్ టారిఫ్‌ల బాదుడు మొదలుకాక మునుపే భారత్, చైనాల మధ్య దౌత్యపరమైన చర్చలు, సంప్రదింపులు మొదలైనట్లు బ్లూమ్‌బర్గ్ కథనం విశ్లేషించింది. మరోవైపు, ట్రంప్ టారిఫ్‌ల విధానం అమెరికా%-%భారత్ మధ్య అంతరాన్ని పెంచింది. దీనికితోడు భారత్, పాకిస్తాన్‌ల



మధ్య జరగాల్సిన అణుయుద్ధం తన జోక్యంతోనే ఆగిందంటూ ట్రంప్ పదేపదే చెప్పుకోవడాన్ని భారత్‌కు అస్సలు రుచించలేదు. అప్పటి వరకు చైనాకు దగ్గరయ్యే విషయాన్ని అంత సీరియస్‌గా ఆలోచించని భారత్ జూన్ తర్వాతే చైనాతో సంబంధాల మెరుగుపై దృష్టిపెట్టిందని బ్లూమ్‌బర్గ్ కథనం విశ్లేషించింది. గతేడాది లద్దాఖ్‌లోని ఘర్షణాత్మక ప్రాంతాల నుంచి సైన్యాలను పాక్షికంగా ఉపసంహరించుకోవాలని రెండు దేశాలు అంగీకారానికి రావడం కూడా చైనాపై సానుకూలంగా ఆలోచించేందుకు దారి చూపిందని తెలిపింది. ఇదే త్వరలో చైనాలో జరిగే ఎస్సీవో శిఖరాగ్రం సందర్భంగా జిన్‌పింగ్, మోదీల ముఖాముఖీకి మార్గ సుగమం చేసిందని విశ్లేషకులు చెబుతున్నారు. భారత్ కంటే ముందుగా చైనాపైనే ట్రంప్ 145 శాతం టారిఫ్‌లను ప్రకటించారు. అయితే, ఆ దేశంతో అమెరికా వైఖరి మరోలా ఉంది. టారిఫ్‌లకు తాత్కాలిక విరామం ప్రకటించిన అమెరికా ప్రస్తుతం ఆ దేశంతో వాణిజ్య చర్చలు జరుపుతోంది. కీలక ఖనిజాల సరఫరా వంటివి చైనా చేతుల్లో ఉండటంతో ట్రంప్ ఆ దేశంతో జాగ్రత్తగా డీల్ చేస్తున్నారు.

# ట్రంప్ సుంకాలపై కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలతో.. ఇప్పటి వరకూ ఆ దేశానికి భారత్ నుంచి వెళ్తున్న దాదాపు 4,820 కోట్ల డాలర్ల (రూ.4,22,384 కోట్ల) విలువైన ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. సుంకాల వల్ల అమెరికా మార్కెట్లలో భారతీయ సరుకుల ధరలు భారీగా పెరిగిపోవటంతో.. ఇతర దేశాల (సుంకం పోటు తక్కువగా ఉన్న దేశాల) సరుకులతో పోటీ పడలేని పరిస్థితి. మరి, ఇంత భారీ నష్టాన్ని భర్తీ చేసుకునేదెలా? ప్రస్తుతం కేంద్ర సర్కారు దీనిపైనే తీవ్రంగా కసరత్తు జరుపుతోంది. ఇందులో భాగంగా, ఇక మీదట అమెరికాయేతర దేశాల మార్కెట్లపై ఎక్కువగా దృష్టి సారించాలని నిర్ణయించింది. వీటిలో బ్రిటన్, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, నెదర్లాండ్స్, పోలండ్, కెనడా, మెక్సికో, రష్యా, బెల్జియం, టర్కీ, యూఏఈ, ఆస్ట్రేలియా తదితర 40 దేశాలున్నాయి. ఈ దేశాల్లో ఇతర సరుకులతోపాటు వస్త్ర పరిశ్రమ ఎగుమతులకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వం భావిస్తోంది (అమెరికా సుంకాలతో తీవ్రంగా నష్టపోతున్నది వస్త్ర పరిశ్రమనే). దీనిపై ఓ అధికారి మాట్లాడుతూ, 'ప్రతీ దేశంలోనూ లక్షిత వ్యూహంతో ముందుకెళ్లాలని అనుకుంటున్నాం. నాణ్యమైన, వినూత్నమైన ఉత్పత్తులను ఎగుమతి చేయటమేకాదు.. ఆయాదేశాలు ఆధారపడతగిన, విశ్వసించదగిన సరఫరాదారుగా పేరు తెచ్చుకునేలా కృషి చేస్తాం. ఈ కార్యాచరణలో ఆయాదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలతోపాటు 'ఎగుమతి ప్రోత్సాహక మండళ్లు' కూడా కీలకపాత్ర పోషించనున్నాయి' అని వెల్లడించారు.

**220 దేశాలకు ఎగుమతులు**

భారత్ ప్రపంచవ్యాప్తంగా 220కిపైగా దేశాలకు ఎగుమతులు చేస్తోంది. వీటిలో బ్రిటన్, జపాన్, దక్షిణ కొరియాలతో కూడిన 40 దేశాలు అత్యంత కీలకమైనవి. ఈ దేశాలు ఏటా 59,000 కోట్ల డాలర్ల (రూ.51,70,000 కోట్లు) విలువైన జౌళి ఉత్పత్తులు, వస్త్రాలను దిగుమతి చేసుకుంటున్నాయి. ఇంతటి భారీ మార్కెట్లో మనదేశం వాటా 5-6% మాత్రమే. అంటే, ఈ దేశాల్లో మన మార్కెట్ వాటాను పెంచుకోవటానికి పుష్కలమైన అవకాశాలున్నాయి. దీనివల్లే ట్రంప్ సుంకాల నేపథ్యంలో.. వీటిపై కేంద్రం దృష్టి పెట్టింది. ఈ కార్యాచరణలో కీలకంగా భావిస్తు న్న ఎగుమతి ప్రోత్సాహక మండళ్లు.. ఆయా దేశాల్లో మార్కెట్ మ్యాపింగ్, అధిక డిమాండ్ ఉన్న ఉత్పత్తుల గుర్తింపు మీద నిశితమైన అధ్యయనం జరిపి మార్గదర్శకాలను వెలువరిస్తాయి. అంతర్జాతీయ ట్రేడ్‌ఫెయిర్లలో, ఎగ్జిబిషన్లలో, కొనుగోలు-అమ్మకందారు సమావేశాల్లో భారత్ బ్రాండ్‌ను బలంగా ముందుకు తీసుకెళ్తాయి. భారత ఎగుమతిదారులు అంతర్జాతీయ ప్రమాణాలను




పాటించేలా చేయటం, ఆయాదేశాల మార్కెట్లలోకి వెళ్లటానికి అవసరమైన పత్రాలను సంపాదించుకోవటంలో దిశానిర్దేశం చేస్తాయి. మరోవైపు, భారతీయ ఎగుమతిదారులను రక్షించటానికి రూ.25 వేల కోట్లతో 'ఎగుమతి ప్రోత్సాహక మిషన్'ను ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. కాగా, ట్రంప్ సుంకాలతో వస్త్రాలు, ముత్యాలు, ఆభరణాలు, రొయ్యలు, లెదర్ పరిశ్రమలపై ముఖ్యంగా.. ఎక్కువ మంది కార్మికులు పని చేసే రంగాలపై తీవ్రంగా ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో, ఆయా రంగాలకు చెందిన ఎగుమతిదారులతో ఈ వారంలో కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ సమావేశం కానుంది. ప్రత్యామ్నాయాల అన్వేషణ, అమెరికాయేతర మార్కెట్లకు ప్రాధాన్యం, కొత్త మార్కెట్లలోకి వెళ్లటం తదితర అంశాలను సమగ్రంగా చర్చించనున్నట్లు సమాచారం. ప్రస్తుతానికైతే, అమెరికా సుంకాలకు పోటీగా ఆ దేశంపై ప్రతీకార సుంకాలు విధించే యోచన ఏమీ లేదని అధికారవర్గాలు తెలిపాయి.

**స్టాక్‌మార్కెట్ల పతనం**

అమెరికా 50% సుంకాల ప్రభావం తీవ్రంగానే ఉంటోంది. మంగళ, గురువారాల్లో స్టాక్‌మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఫలితంగా, మదుపరులు రూ.9.6 లక్షల కోట్ల మేర నష్టపోయినట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేశారు.


## ఎన్డీయేకు 324.. ఇండియాకు 208

న్యూఢిల్లీ

దేశంలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 324 సీట్లు లభిస్తాయని ఇండియా టుడే-సీ వోటర్ 'మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే'లో తేలింది. విపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమికి కేవలం 208 స్థానాలు దక్కే అవకాశం ఉందని సర్వే వెల్లడించింది. ఈ ఏడాది జూలై 1 నుంచి ఆగస్టు 14 దాకా ఈ సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా.. దేశవ్యాప్తంగా వివిధ లోక్‌సభ నియోజకవర్గాల్లో 54,788 మందిని ప్రశ్నించారు. సీవోటర్ రెగ్యులర్ ట్రాకర్ డేటా ద్వారా మరో 1,52,038 మంది అభిప్రాయాలు సేకరించారు. మొత్తం 2,06,826 మంది వ్యక్తి చేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు. తాజాగా సర్వే నివేదిక విడుదల చేశారు. దేశంలో ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయే మళ్లీ ఘన విజయం సాధించడం తథ్యమని సర్వే తేల్చింది. పార్టీల పరంగా చూస్తే బీజేపీకి సొంతంగా 260 సీట్లు, కాంగ్రెస్‌కు సొంతంగా 97 సీట్లు వస్తాయని వెల్లడయ్యింది. 2024 ఎన్నికల్లో ఎన్డీయేకు 44 శాతం ఓట్లు లభించగా, ఇప్పుడు 46.7 శాతం ఓట్లు లభిస్తాయని సర్వే పేర్కొంది.

2024 లోక్‌సభ ఎన్నికల్లో 543 స్థానాలకు గాను బీజేపీ కేవల 240 స్థానాలు గెలుచుకుంది. మెజార్టీకి 32 సీట్లు తక్కువొచ్చాయి. దాంతో మిత్రపక్షాల సాయంతో కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మొత్తంగా ఎన్డీయేకు ఇప్పుడు 293 సీట్లున్నాయి. ఇక విపక్ష ఇండియా కూటమి గత ఎన్నికల్లో 234 సీట్లు సాధించింది.

## 31న జిన్‌పింగ్‌తో మోదీ భేటీ



న్యూఢిల్లీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 31, వచ్చే నెల 1వ తేదీల్లో చైనాలో పర్యటించబోతున్నారు. తియాంజిన్ నగరంలో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ సందర్భంగా ఈ నెల 31వ తేదీన చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో మోదీ సమావేశమవుతారు. ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్-చైనా సంబంధాలు, పరస్పర సహకారంతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారు చర్చించే అవకాశం ఉంది. అలాగే వచ్చే నెల 1వ తేదీన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో నరేంద్ర మోదీ భేటీ అవుతారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు ఒత్తిడికి లోనవుతున్న నేపథ్యంలో చైనా, రష్యా అధినేతలతో భారత ప్రధానమంత్రి ప్రత్యేకంగా సమావేశం కాబోతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాన్ని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. రష్యా నుంచి ముడి చమురు కొంటున్నందుకు భారత ఉత్పత్తులపై ట్రంప్ ప్రభుత్వం ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. మరోవైపు భారత్-చైనా మధ్య సంబంధాలు క్రమంగా బలపడుతున్నాయి. భారత్‌పై అమెరికా విధించిన భారీ టారిఫ్‌లను జిన్‌పింగ్ తప్పుపట్టారు. ప్రధాని మోదీ చైనాలో పర్యటిస్తుండడం ఏడేళ్ల తర్వాత ఇదే మొదటిసారి కావడం విశేషం. ఆయన చివరిసారిగా 2018లో చైనాలో పర్యటించారు. వూహాన్ సిటీలో షీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఇదిలా ఉండగా, మోదీ-పుతిన్ మధ్య జరగబోయే ద్వైపాక్షిక భేటీకి విశేషమైన ప్రాధాన్యం ఉంది. ఇటీవలి కాలంలో ఇండియాకు మరింత దగ్గరయ్యేందుకు పుతిన్ ప్రయత్నిస్తున్నారు. ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభించిన తర్వాత రష్యాపై పశ్చిమ దేశాలు కఠిన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే భారత్, చైనాల నుంచి మరింత సహకారాన్ని పుతిన్ కోరుకుంటున్నారు. తియాంజిన్‌లో మోదీ, జిన్‌పింగ్, పుతిన్ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు రష్యా ప్రభుత్వం ఇటీవల సంకేతాలిచ్చింది.

## గవర్నర్లు జడ్జిలు కాదు

న్యూఢిల్లీ

శాసనసభ ఆమోదించిన బిల్లు రాజ్యాంగబద్ధమా, కేంద్ర ప్రభుత్వ చట్టానికి విరుద్ధమా? అని చూడాల్సిన బాధ్యత గవర్నర్‌కులేదని తమిళనాడు ప్రభుత్వం వాదించింది. గవర్నర్ రాజ్యాంగ ప్రతినిధి మాత్రమేనని, ఆయన సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తికాదని స్పష్టం చేసింది. ఆ అధికారాలు న్యాయస్థానాలకు మాత్రమే పరిమితమని గుర్తు చేసింది. శాసనసభ పంపిన బిల్లును గవర్నర్ ఆపితే తిరిగి శాసనసభకు పంపాలని, నిర్ణయం తీసుకోకుండా తన దగ్గర పెట్టుకోవడం కుదరదని చెప్పింది. శాసనసభ ఆమోదించిన ద్రవ్య బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ నిలిపివేస్తే ఆయన సూపర్ చీఫ్ మినిస్టర్‌గా వ్యవహరిస్తున్నారని భావించవచ్చునని గురువారం సుప్రీంకోర్టు ముందు వాదనల్లో పేర్కొంది. రాజ్యాంగంలోని 143 అధికరణ కింద రాష్ట్రపతి, గవర్నర్ అధికారాలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీం ముందు లేవనెత్తిన ప్రశ్నలపై రాజ్యాంగ ధర్మాసనం ముందు జరుగుతున్న విచారణలో భాగంగా తమిళనాడు తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. ద్రవ్య బిల్లులను కూడా గవర్నర్ నిరాకరించవచ్చునని మహారాష్ట్ర ప్రభుత్వం తరఫున హరీష్ సాల్వే, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వ్యాఖ్యలకు సింఘ్వి సమాధానమిచ్చారు. బిల్లులపై తుది నిర్ణయం ఎన్నికైన ప్రజా ప్రభుత్వానిదికాకుండా గవర్నర్‌దేనని రాజ్యాంగంలో ఎక్కడపేర్కొన్నారో చూపాలని అడిగారు. తెలంగాణ, ఏపీ, తమిళనాడులో చాలాకాలం నిలిపివేసిన పలు ఉదంతాలను ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గవర్నర్ అధికారాలకు సంబంధించిన 207 అధికరణలో చెప్పిన అంశా లు ప్రైవేటు సభ్యుల మనీ బిల్లులకే వర్తిస్తుందని, వాటిని నివారించేందుకే ఈ అధికరణను చేర్చారని ఆయన తెలిపారు. ఇతర అన్ని రకాల బిల్లుల విషయం లో గవర్నర్ మంత్రివర్గ ఆమోదంమేరకే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. గవర్నర్, రాష్ట్రపతి లాంఛనప్రాయ రాజ్యాంగ అధినేతలని, కొన్ని సందర్భాల్లో తప్ప ప్రభుత్వ నిర్ణయాల్లో జోక్యం చేసుకునే అధికారం వారికి లేదన్నారు. 200 అధికరణ ప్రకారం.. గవర్నర్ తొలుత ఆమోదాన్ని నిలిపివేసినప్పుడు శాసనసభకు మాత్రమే తిరిగి పంపాలని తెలిపారు. శాశ్వతంగా ఏ బిల్లు నూ నిలిపివేసే అధికారం గవర్నర్‌కులేదన్నారు. విచారణ క్రమంలో ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ గవాయి వ్యాఖ్యానిస్తూ..సాధ్యమైనంత త్వరలో అంటేనే వేగంగా నిర్ణయం తీసుకోవాలనే రాజ్యాంగ లక్ష్యాన్ని అది స్పష్టీకరిస్తోందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య ఏర్పడిన వివాదం కేసులోనూ ఉన్నత న్యాయస్థానం ఈ విషయాన్ని స్పష్టీకరించిందని గుర్తు చేశారు. నిరవధికంగా బిల్లును ఆమోదించకుండా నిలిపివేసే హక్కు గవర్నర్‌కు లేదన్నారు.

# ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగితే ప్రమాదమా?



తరచుగా చాలా మంది తమ ఉదయం ఒక కప్పు వేడి టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. ఇది రోజు అలసట నుండి ఉపశమనం పొందే మార్గంగా మారింది. కొంతమందికి ఇది ఎప్పటికీ వదిలివేయలేని అలవాటుగా మారిపోయింది. కానీ, మీరు రోజూ ఖాళీ కడుపుతో వేడి టీ లేదా కాఫీ తాగితే, ఈ అలవాటు మీకు ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఖాళీ కడుపుతో వేడి పానీయాలు తాగడం వల్ల అన్నవాహిక క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా రెట్లు పెరుగుతుందని శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైంది. ఈ పరిశోధనలో, వేడి చేసిన టీ లేదా కాఫీ వంటి చాలా వేడి పానీయాలు, ప్రతిరోజూ ఎక్కువసేపు తీసుకుంటే, ఆహార పైపులోని కణాలను దెబ్బతీస్తుందని కనుగొన్నారు. పదే పదే వేడికి గురికావడం వల్ల ఈ కణాలు క్రమంగా దెబ్బతింటాయి. ఆ తరువాత క్యాన్సర్ రూపంలోకి మారవచ్చు. ఖఖ బయోబ్యాంక్ ఈ అధ్యయనంలో ఇది వెల్లడైంది. సుమారు 5 లక్షల మందిపై పరిశోధన జరిగింది. ఈ పరిశోధనకు నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అమెరికా మద్దతు కూడా లభించింది. రోజుకు 8 నుండి 10 కప్పుల వేడి పానీయాలు తాగేవారికి ఎసోఫాగియల్ స్క్వామస్ సెల్ కార్సినోమా అనే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. మీరు ఎంత ఎక్కువ వేడి పానీయాలు తాగితే, ప్రమాదం కూడా అంత ఎక్కువగా ఉంటుందని పరిశోధన స్పష్టం చేసింది. దీనివల్ల ఆహార పైపులో వాపు వస్తుంది. అక్కడి కణజాలాలు విచ్ఛిన్నం కావడం ప్రారంభమవుతుంది, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని దారితీస్తుంది. గొంతు, కడుపు మధ్య ఉన్న గొట్టంలో అన్నవాహిక క్యాన్సర్ సంభవిస్తుంది. దీని ద్వారా మన ఆహారం, పానీయాలు కడుపుకు చేరుకుంటాయి. ఈ గొట్టం చాలా సున్నితమైనది. వేడిగా ఉండే వస్తువులు నేరుగా దానిని దెబ్బతీస్తాయి. ఈ నష్టం చాలా కాలం పాటు కొనసాగితే, అక్కడి కణాలు అసాధారణంగా పెరగడం ప్రారంభిస్తాయి. అదీ క్యాన్సర్ ఏర్పడటం ప్రారంభమవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అన్నవాహిక క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు కనిపించవు. ఈ క్యాన్సర్‌తో అతిపెద్ద సమస్య ఏమిటంటే దాని లక్షణాలు ప్రారంభంలో కనిపించవు. తరచుగా ప్రజలు దీనిని గుండెల్లో మంట, ఆమ్లత్వం లేదా దగ్గు అని భావించి విస్మరిస్తారు. సరైన గుర్తింపు జరిగే సమయానికి, ఈ వ్యాధి తీవ్రమైన రూపాన్ని సంతరించుకుంటుందని వైద్యులు చెబుతున్నారు. ఫుడ్ పైప్ క్యాన్సర్ కొన్ని ప్రధాన లక్షణాలు ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది, ఛాతీలో నొప్పి లేదా ఒత్తిడి అనుభూతి, తరచుగా దగ్గు, స్వరంలో మార్పు. దీనిని నివారించడానికి సులభమైన మార్గం ఏమిటంటే, కొద్దిగా చల్లబరిచిన తర్వాత టీ లేదా కాఫీ తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

# కొలెస్ట్రాల్‌కు చెక్‌పెట్టే దివ్యౌషధం

పని ఒత్తిడి, తప్పుడు ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్ల, ప్రజలు క్రమంగా వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి.. దీనికి ప్రధాన కారణం శరీరంలో కొలెస్ట్రాల్ పెరుగుదల.. కొలెస్ట్రాల్ అనేది శరీరంలో తక్కువ పరిమాణంలో అవసరమైన కొవ్వు రకం.. కానీ అది అవసరమైన దానికంటే ఎక్కువగా పెరిగినప్పుడు, అది గుండె నాళాలలో పేరుకుపోయి రక్త ప్రవాహంలో అడ్డంకిని కలిగిస్తుంది.. ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అటువంటి పరిస్థితిలో, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. మందులతో పాటు, కొన్ని సహజ వస్తువులు కూడా దీనికి సహాయపడతాయి..



అమెరికన్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. గుమ్మడికాయ గింజలు చాలా ఫైబర్‌ను కలిగి ఉంటాయి.. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ప్రేగులలో కొలెస్ట్రాల్ శోషణను తగ్గిస్తుంది. దీనితో పాటు, గుమ్మడికాయ గింజలలో ఉండే కొవ్వులు, అంటే ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, మీ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి పనిచేస్తాయి. అలాగే, అవి ఫైటోస్టెరాల్స్ అని పిలువబడే సహజ మూలకాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ శోషణను నిరోధిస్తాయి. దీని ప్రయోజనం ఏమిటంటే రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి స్వయంచాలకంగా తగ్గడం ప్రారంభమవుతుంది.. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుమ్మడికాయ గింజలు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మాత్రమే కాకుండా, మొత్తం గుండె ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటాయి. వాటిలో మెగ్నీషియం అనే మూలకం ఉంటుంది, ఇది రక్త నాళాలను సడలించి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే, గుమ్మడికాయ గింజలు యాంటీఆక్సిడెంట్‌లను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గిస్తాయి.. ఇంకా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. దీనితో పాటు, ఈ విత్తనాలు మానసిక ఆరోగ్యానికి కూడా మంచివిగా భావిస్తారు. గుమ్మడికాయ గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలోకి వెళ్లి సెరోటోనిన్ అనే రసాయనంగా మారుతుంది. సెరోటోనిన్ మంచి నిద్రను పొందడంలో సహాయపడుతుంది. ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. గుమ్మడికాయ గింజల్లో జింక్ కూడా ఉంటుంది. ఇది మన రోగనిరోధక శక్తిని అంటే రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ఇది శరీరాన్ని వ్యాధులతో పోరాడటానికి వీలు కల్పిస్తుంది. ఈ విత్తనాలు పురుషులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే వాటిలో ఉండే జింక్.. ఇతర పోషకాలు ప్రోస్టేట్ గ్రంథిని జాగ్రత్తగా చూసుకుంటాయి. ఇది ప్రోస్టేట్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుమ్మడికాయ గింజల్లో విటమిన్ %జు%, కెరోటినాయిడ్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇది మన శరీరం వృద్ధాప్య ప్రక్రియను కూడా నెమ్మదిస్తుంది.గుమ్మడికాయ గింజలను తినడానికి మార్గం కూడా చాలా సులభం. మీరు వాటిని తేలికగా కాల్చి అల్పాహారంలో నేరుగా తినవచ్చు.. లేదా సలాడ్, పెరుగు, స్మూతీ మొదలైన వాటిలో చేర్చుకోవచ్చు.. అయితే.. గుమ్మడికాయ గింజలను పరిమిత పరిమాణంలో తినాలని గుర్తుంచుకోండి.. ఎందుకంటే ఎక్కువగా తినడం హానికరం. రోజుకు 20 నుండి 30 గ్రాములు అంటే గుప్పెడు గుమ్మడికాయ గింజలు తినడం శరీరానికి సరిపోతుంది. మీ దినచర్యలో క్రమం తప్పకుండా వీటిని చేర్చుకుంటే, క్రమంగా మీ కొలెస్ట్రాల్ సమతుల్యమవుతుంది.. ఇంకా మీ గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఈ విధంగా, గుమ్మడికాయ గింజలు చౌకైన.. సహజ నివారణ.. ఇది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్‌ను నియంత్రించడమే కాకుండా మీ మొత్తం శరీరాన్ని లోపలి నుండి బలోపేతం చేస్తుంది. కాబట్టి, ఈరోజే మీ ఆహారంలో గుమ్మడికాయ గింజలను చేర్చుకోండి.. ఆరోగ్యకరమైన జీవితం

# జామ ఆకులు తింటే..



జామ పండు ఎంత రుచికరంగా ఉంటుందో.. దాని ఆకులు కూడా అంతే ఆరోగ్యకరమని నిపుణులు చెబుతున్నారు. జామ ఆకుల్లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, లైకోపీన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాల కారణంగా జామ ఆకు రసం ప్రతిరోజూ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అజీర్ణంతో బాధపడేవారికి జామ ఆకు రసం ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్, యాంటీ-బ్యాక్టీరియల్ లక్షణాలు జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. మలబద్ధకం సమస్య ఉన్నవారు జామ ఆకు జ్యూస్ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అలాగే జ్వరం వచ్చినప్పుడు జామ ఆకు రసాన్ని ఒక చెంచా మరిగించి తాగితే జ్వరం త్వరగా తగ్గుతుంది. జామ ఆకు రసం తీసుకోవడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. ఇందులో అధికంగా ఉండే విటమిన్ సి శరీరం బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది ఆరోగ్య సమస్యలను నివారించి, శరీరాన్ని మరింత పటిష్టం చేస్తుంది. చర్మం, జుట్టు సమస్యలతో బాధపడేవారికి కూడా జామ ఆకు రసం మంచి పరిష్కారం. దీనిలో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మానికి సహజమైన కాంతిని ఇవ్వడమే కాకుండా జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తాయి. జామ ఆకు రసం తాగడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుంది. జామ ఆకులలో ఉండే పాలీఫెనాల్స్ రక్తంలో కార్బోహైడ్రేట్ల శోషణను నియంత్రించి, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే జామ ఆకులను శుభ్రం చేసి, నీటిలో వేసి మరిగించి ఆ రసాన్ని తాగవచ్చు. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నవారు వైద్య నిపుణులను సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది.

# పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా?



సీజన్స్ బట్టి రకరకాల పండ్లు మార్కెట్లో లభిస్తాయి. విటమిన్లు, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి అనేక పోషకాలను పండ్లు మన శరీరానికి అందిస్తాయి. అయితే, పండ్లు తిన్న తర్వాత చాలా మంది చేసే ఒక సాధారణ పొరపాటు పండ్లను తిన్న వెంటనే నీరు తాగడం. ఇది ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. జీర్ణ సమస్యలు: పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల అజీర్ణం, ఆమ్లత్వం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీన్ని వల్ల శరీరం పండ్ల నుండి పోషకాలను సరిగ్గా గ్రహించకపోవడంతో పూర్తి ప్రయోజనాలు అందవు. ముఖ్యంగా పుల్లని పండ్ల విషయంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. పండ్లు తిన్న తర్వాత నీరు తాగడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దీనివల్ల శరీర జూం స్థాయిలు తగ్గుతాయి. కొన్ని పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అటువంటి పండ్లను తిన్న తర్వాత నీరు తాగితే, నీటి శాతం మరింత పెరిగి కొందరిలో వాంతులు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. రక్తంలో చక్కెర పెరగడం : పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మందగించి శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు పండ్లు తిన్న వెంటనే నీరు తాగకూడదు. జలుబు, దగ్గు సమస్యలు: పండ్లను తిన్న వెంటనే నీళు తాగితే శరీరంలో కఫం పెరుగుతుంది. దీనివల్ల దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. ఈ విషయాన్ని మన పెద్దలు కూడా తరచుగా చెబుతూ ఉంటారు. కాబట్టి, పండ్లను భోజనానికి అరగంట ముందు లేదా అరగంట తర్వాత తినడం ఉత్తమం, అంతేకాకుండా పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం మానుకోవాలి.

# కొబ్బరి బోండం నీళ్లు వీరికి విషంతో సమానం

కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అంతేకాకుండా ఈ నీళ్లలో శరీరానికి మేలు చేసే అనేక ముఖ్యమైన పోషకాలు కూడా ఉన్నాయి. అయితే కొంతమందికి కొబ్బరి నీళ్లు తాగడం చాలా ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్న వారు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొబ్బరి నీళ్లలో పెద్ద మొత్తంలో పొటాషియం ఉంటుంది. కాబట్టి ఎవరికైనా కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉంటే.. ఇలాంటి వారు కొబ్బరి నీళ్లు తాగడం మానేయాలి. ఇది హైపర్ కలేమియాకు కారణమవుతుంది. అందుకే కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకుండా ఉండాలి.కొబ్బరి నీళ్లు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. అయితే తక్కువ రక్తపోటు సమస్య ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదు. కొబ్బరి నీళ్లు తాగితే బలహీనత, తలతిరుగుతున్నట్లు అనిపించే అవకాశం ఉంది. శస్త్రచికిత్స సమయంలో శరీర రక్తపోటును సమతుల్యంగా ఉంచడం ముఖ్యం. అందుకే శస్త్రచికిత్సకు ముందు, ఆ తరువాత కొబ్బరి నీళ్లు తాగే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించడం అవసరం. కాబట్టి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు కొబ్బరి నీళ్లు తాగడం మంచిది.



బిజినెస్

# డిమార్ట్ - రిలయన్స్ రిటైల్.. చౌకైన షాపింగ్ కోసం ఏది బెస్ట్?

## వెండి కూడా బంగారం లెక్కనే.. అమల్లోకి రానున్న కొత్త రూల్స్..



కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెండి ఆభరణాలకు కూడా బంగారం మాదిరిగానే హాల్‌మార్కింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశ్యం కస్టమర్లు కొనుగోలు చేసే వెండికి స్వచ్ఛత హామీ ఇవ్వడం. ప్రస్తుతానికి ఈ హాల్‌మార్కింగ్ స్వచ్ఛందంగా ఉంటుంది. అంటే వినియోగదారులు కోరుకుంటే హాల్‌మార్క్ చేసిన వెండిని కొనుగోలు చేయవచ్చు లేదా హాల్‌మార్క్ లేని వెండిని కూడా కొనవచ్చు. అయితే భవిష్యత్తులో ఇది తప్పనిసరి అయ్యే అవకాశాలు లేకపోలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బంగారం విషయంలో హాల్‌మార్కింగ్ తప్పనిసరి అయినట్లే, వెండికి కూడా ఇదే విధానం అమలులోకి రావచ్చని భావిస్తున్నారు. హాల్‌మార్కింగ్ వల్ల వెండి ఆభరణాల ధరలు పెరుగుతాయా అనే సందేహం చాలా మందిలో ఉంది. అయితే దీని వల్ల ధరలపై ప్రత్యక్ష ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు. కానీ వినియోగదారుల్లో నాణ్యత పట్ల విశ్వాసం పెరిగి, హాల్‌మార్క్ చేసిన వెండికి డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. హాల్‌మార్క్ అనేది వినియోగదారుడు కొనుగోలు చేస్తున్న వెండి ఎంత స్వచ్ఛమైనదో తెలియజేసే ఒక ప్రామాణికత ముద్ర. ఇది కొనుగోలులో మోసం జరిగే అవకాశాలను తగ్గించి, వినియోగదారులు తమ డబ్బుకు పూర్తి విలువ పొందేలా చేస్తుంది.

## 2038 నాటికి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్!



2038 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 34.2 ట్రిలియన్ డాలర్ల +ఞాతో? ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించవచ్చని, 2030 నాటికి కొనుగోలు శక్తి సమానత్వం పరంగా 20.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. 2030 తర్వాత, భారత్ అమెరికా 2028-2030లో వరుసగా 6.5 శాతం, 2.1 శాతం సగటు వృద్ధి రేటును కొనసాగిస్తే ×వీఖీ అంచనాల ప్రకారం 2038 నాటికి భారతదేశం ఞ్రా పరంగా అమెరికా ఆర్థిక వ్యవస్థను అధిగమించవచ్చు. ఈ నెల ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాతో పాటు భారతదేశాన్ని 'డెడ్ ఎకానమీ' అని అభివర్ణించారు. కానీ, వాస్తవ లెక్కలు చూస్తే 2028 నాటికి మార్కెట్ మారకం రేటు పరంగా భారత్ జర్మనీని అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కూడా అంచనా. తగిన ప్రతిఘటనలతో ఎంపిక చేసిన భారతీయ దిగుమతులపై అమెరికా విధించే అధిక సుంకాల ప్రతికూల ప్రభావాన్ని భారతదేశం వాస్తవ %+ఞా% వృద్ధికి దాదాపు 10 బేసిస్ పాయింట్లకు పరిమితం చేయగలదు. ప్రపంచంలోని ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో భారత్ అత్యంత డైనమిక్‌గా ఎదుగుతోందని, అధిక పొదుపు, పెట్టుబడి రేట్లు, అనుకూలమైన జనాభా, స్థిరమైన ఆర్థిక స్థితి వంటి బలమైన ఆర్థిక పునాదులతో భారత్ ఎదుగుతోందని %జ్% ఎకానమీ వాచ్ ఆగస్టు 2025 సంచిక తెలిపింది. సుంకాల ఒత్తిళ్లు, వాణిజ్యం మందగించడం వంటి ప్రపంచ అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారత్ స్థితిస్థాపకత దేశీయ డిమాండ్‌పై ఆధారపడటం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలలో సామర్థ్యాలను పెంచడం నుండి ఉద్భవించిందని అది తెలిపింది.




డీమార్ట్ ఈ పేరు వినగానే ముందుగా గుర్తుకు వచ్చేది తక్కువ ధరలకే లభించడం. సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకు ఎంత దూరమైన వెళ్లి డీమార్ట్‌లోనే షాపింగ్ చేస్తుంటారు. ప్రతి రోజు అన్ని రకాల వస్తువులపై ఆఫర్లు అందిస్తుంటారు. ఇతర సూపర్ మార్కెట్లో కంటే డీమార్ట్‌లో తక్కువ ధరలకే నిత్యవసర సరుకులతో పాటు ఇతర అన్ని సరుకులు లభిస్తాయి. అలాగే ఏ వస్తువు అయినా చేతికి అందేలా సులభంగా లభిస్తాయి. మార్ట్‌లో మొత్తం తిరుగుతూ కావాల్సిన సరుకులన్ని తీసుకోవచ్చు. ఇక రోజువారీ అవసరాలకు సంబంధించిన వస్తువులపై ఎక్కువ ఆఫర్లు అందిస్తుంటారు. అలాగే ప్యాకింగ్ కూడా సింపుల్‌గా ఉంటుంది. కానీ ధర వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలు డీమార్ట్‌కు వెళ్తుంటారు. డీమార్ట్‌లో అన్ని వస్తువులు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయి. ఇక రిలయన్స్ రిటైల్ షాపులు దేశంలో చాలా ప్రాంతాల్లో ఉన్నాయి. ఇవి కేవలం కిరాణా సరుకులు మాత్రమే కాకుండా ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, లైఫ్‌స్టైల్ ప్రొడక్ట్స్ వరకు లభిస్తాయి. ఇక్కడ ఎక్కువగా బై వన్ గెట్ వన్ 1 ఫ్రీ లేదా భారీ ఫెస్టివల్ ఆఫర్లు ఉంటాయి. ఒకే చోట అన్ని రకాల వస్తువులు లభిస్తాయి. పెద్ద షాపింగ్ మాల్స్‌లో లగ్జరీ షాపింగ్ అనుభవం ఉంటుంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండింటిలో సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అయితే, రిలయన్స్ రిటైల్‌లో వస్తువుల ధరలు కొన్నిసార్లు మార్కెట్ ధరలతో సమానంగా లేదా కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. కానీ కానీ బల్క్ ఆఫర్లు లేదా ఫెస్టివల్ సేల్ సమయంలో మాత్రం కాస్త ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంటుంది. ఇక్కడ రోజు వారీ అవసరాలకు ఉపయోగించే బియ్యం, ఆయిల్, పప్పులు వంటివి డీమార్ట్ కంటే కొంత తక్కువ ధరల్లోనే లభిస్తుంటాయి. ఇక రోజువారీ షాపింగ్ చేయాలనుకునే వారికి డీమార్ట్ బెస్ట్ అని చెప్పవచ్చు. ఇక ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్ సంబంధించిన వస్తువులు కావాలంటే రిలయన్స్ రిటైల్‌లో ఎక్కువ ఆఫర్లు ఉంటాయి. ఫెస్టివల్ సీజన్ ఆఫర్ల విషయానికి వస్తే రిలయన్స్ రిటైల్‌లో భారీ డిస్కౌంట్లు వస్తాయి. తక్కువ ధరలో రోజువారీ అవసరాల కోసం వస్తువులను కొనుగోలు చేయాలంటే డీమార్ట్ మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్ లేదా పెద్ద ఆఫర్లు కావాలనుకునే వారికి రిలయన్స్ రిటైల్ సరైన ఎంపిక చెప్పుకోవచ్చు. అందుకే ఈ రెండింటిలోను ఆఫర్లు ఉంటాయి. కానీ మీ అవసరాలను బట్టి స్టోర్‌ను ఎంచుకోవడం మంచిది. ఒకవేళ మీకు రోజు వారీగా అవసరం అయ్యే వస్తువుల కోసం రెగ్యులర్ షాపింగ్ చేస్తుంటే డీమార్ట్ మొదటి ఆప్షన్. కానీ పండుగ సీజన్‌లో ఫ్యామిలీ షాపింగ్ చేయాలనుకుంటే రిలయన్స్ రిటైల్‌లో ఆఫర్లు ఎక్కువగా లభిస్తాయని చెప్పవచ్చు.

# వరద బాధితులకు జియో, ఎయిర్‌టెల్ సాయం..!

భారీ వర్షాలు, వరదలు అనేక కుటుంబాలను ప్రభావితం చేశాయి. వరద ప్రాంతంలో చిక్కుకున్న వారు కనెక్టివిటీ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో ప్రముఖ టెలికామ్ సంస్థలైన జియో, ఎయిర్‌టెల్ ఈ ప్రాంతంలో చిక్కుకున్న వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చాయి. దేశంలోని వర్షం, వరద ప్రభావిత ప్రాంతాలలోని అన్ని ప్రీపెయిడ్ వినియోగదారులకు జియో 3 రోజుల చెల్లుబాటు పొడిగింపును ప్రకటించింది. దీనితో పాటు వినియోగదారులు రోజుకు 2+దీ హై-స్పీడ్ డేటా, మూడు రోజుల పాటు అపరిమిత వాయిస్ కాల్‌లను పొందుతారు. జియోహోమ్ వినియోగదారులకు, అంతరాయం లేని సేవలను నిర్ధారించడానికి వారికి అదనంగా 3 రోజుల పొడిగింపు అందించబడుతుంది. ఇంతలో జియో పోస్ట్‌పెయిడ్ ఉపయోగిస్తున్న వారికి బిల్లు చెల్లింపులకు 3 రోజుల గ్రేస్ పీరియడ్ లభిస్తుంది, దీని వలన వారు ఎటువంటి సేవా అంతరాయం లేకుండా కాల్ చేయడం, డేటాను ఉపయోగించడం కొనసాగించవచ్చు. ఎయిర్‌టెల్ రోజుకు ఉచిత కాలింగ్, 1+దీ డేటాను అందిస్తుంది. భారతీ ఎయిర్‌టెల్ కూడా ఇలాంటి ఉపశమన ప్రయోజనాలతో ముందుకు వచ్చింది. వరద ప్రభావిత రాష్ట్రాల్లోని ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ కస్టమర్లకు అపరిమిత కాలింగ్, రోజుకు 1+దీ హై-స్పీడ్ డేటాతో 3 రోజుల చెల్లుబాటు పొడిగింపు లభిస్తుంది. ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్, బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు కూడా 3 రోజుల గ్రేస్ పీరియడ్‌ను పొందుతున్నారు, కాబట్టి వారు క్లిష్ట సమయాల్లో అంతరాయం లేని కనెక్టివిటీని ఆస్వాదించవచ్చు.




కమ్యూనికేషన్ మద్దతును మరింత బలోపేతం చేయడానికి సెప్టెంబర్ 2 వరకు జమ్మూ కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఇంట్రా-సర్కిల్ రోమింగ్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం అన్ని టెలికాం ఆపరేటర్లను ఆదేశించింది. దీని అర్థం వినియోగదారులు తమ సొంత ఆపరేటర్ నెట్‌వర్క్ పనిచేయకపోతే అందుబాటులో ఉన్న ఏదైనా టెలికాం నెట్‌వర్క్‌ను స్వయంచాలకంగా లాచ్ చేయగలరు. తీవ్రమైన వరదలు, వర్షాలు, కొండచరియలు విరిగిపడే సమయంలో కూడా అత్యవసర కాల్‌లు, అవసరమైన కమ్యూనికేషన్ సాధ్యమయ్యేలా చూసుకోవడానికి ఈ చర్య తీసుకుంది ప్రభుత్వం.

# రెండో సీడ్‌పై సంచలన విజయం.. క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లిన సింధు

పారిస్ వేదికగా జరుగుతున్న బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ మహిళల సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు అదరగొడుతోంది. తొలి రెండు రౌండ్లలో పోరాడి గెలుపొందిన తెలుగు తేజం ఈసారి రెండోసీడ్‌ను అలవోకగా చిత్తు చేసింది. గురువారం జరిగిన 16వ రౌండ్‌లో చైనాకు చెందిన వాంగ్ జీ యూని మట్టికరిపించి క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టిందీ ఒలింపిక్ విజేత. మాజీ ఛాంపియన్ అయిన సింధు బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో జోరు చూపిస్తోంది. తొలి రౌండ్‌లో బల్గేరియాకు చెందిన కలోయనా నల్బంతోవాను ఓడించిన సింధు పదహారో రౌండ్‌లో మలేషియా షట్లర్ కరుపథెవన్‌ను ఇంటికి పంపింది. కీలకమైన ప్రీ క్వార్టర్స్‌లోనూ చెలరేగిన భారత స్టార్ రెండో సీడ్ వాంగ్ జీకి షాకిచ్చింది. హోరాహోరీగా సాగిన తొలి సెట్‌ను 21-19తో కైవసం చేసుకున్న సింధు.. రెండో సెట్‌లోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. వాంగ్ పుంజుకుని స్కోర్లు సమం చేసినా తనదైన పవర్ గేమ్‌తో సింధు 21-15తో సెట్ గెలుచుకుంది. ఈ విజయంతో టైటిల్ వేటకు రెండడుగుల దూరంలో నిలిచిందీ బ్యాడ్మింటన్ స్టార్.



స్పోర్ట్స్

## అశ్విన్ కీలక నిర్ణయం



భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ నిన్న (ఆగస్ట్ 27) ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదివరకే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అతడు.. భారత క్రికెట్‌తో తన బంధాన్ని పూర్తిగా తెంచుకున్నాడు. ఐపీఎల్ రిటైర్మెంట్ తర్వాత అశ్విన్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇంగ్లండ్ వేదికగా జరిగే హండ్రెడ్ లీగ్‌లో ఆడేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడని సమాచారం. అలాగే ఆస్ట్రేలియా, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా దేశాల్లో జరిగే టీ20 లీగ్‌ల్లో కూడా పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు పలు ఫ్రాంచైజీలతో సంప్రదింపులు జరుగుతున్నాయట. బీసీసీఐ నియమాల ప్రకారం.. భారత ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటిస్తేనే విదేశీ లీగ్‌ల్లో ఆడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం? అశ్విన్‌కు భారత క్రికెట్‌తో కాని, ఐపీఎల్‌తో కాని సంబంధాలు లేవు. కాబట్టి యాష్‌కు విదేశీ లీగ్‌ల్లో ఆడేందుకు లైన్ క్లియర్ అయ్యింది. విదేశీ లీగ్‌ల్లో పాల్గొనాలనుకునే విషయాన్ని అశ్విన్ తన ఐపీఎల్ రిటైర్మెంట్ సందేశంలో పరోక్షంగా ప్రస్తావించాడు. 37 ఏళ్ల అశ్విన్ 2009లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేసి, 2025లో అదే ఫ్రాంచైజీ తరఫున తన చివరి మ్యాచ్ ఆడాడు. ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 221 మ్యాచ్‌లు ఆడి 187 వికెట్లు తీశాడు. సీఎస్‌కేతో రెండు టైటిళ్లు సాధించాడు. పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ వంటి జట్లకు సేవలందించారు. కొన్ని మ్యాచ్‌ల్లో పంజాబ్‌కు కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. 16 సంవత్సరాల పాటు ఐపీఎల్‌లో తన మాయాజాలాన్ని ప్రదర్శించిన అశ్విన్.. త్వరలో విదేశీ లీగ్‌ల్లో కూడా సత్తా చాటేందుకు రెడీ అయ్యాడు.

# వంద టెస్టులు ఆడినా పట్టించుకోరా.. దిగ్గజ ఆటగాళ్లకు ఘనంగా వీడ్కోలు పలకలేరా..?

భారత క్రికెట్‌కు విశేష సేవలందించిన క్రికెటర్లు ఒక్కరొక్కరుగా వీడ్కోలు పలుతుకున్నారు. రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ రెండు ఫార్మాట్ల నుంచి తప్పుకోగా.. ఛతేశ్వర్ పుజారా మొత్తంగా మూడింటికీ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలో.. అత్యంత సీనియర్ ఆటగాళ్లు అయిన వీళ్లకు ఘనమైన వీడ్కోలు లభించకపోవడంపై మాజీలు మండిపడుతున్నారు. దేశం తరఫున వందకు పైగా టెస్టులు ఆడిన కోహ్లీ, పూజారాలకు అద్భుతంగా సెండ్ ఆఫ్ ఇవ్వాల్సింది అని అభిప్రాయపడ్డాడు మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ వెటరన్ క్రికెటర్ల విషయంలో ఏమీ పట్టనట్టుగా ఉంటున్న బీసీసీఐ తీరుని ఆయన తీవ్రంగా విమర్శించాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందే రోహిత్ టెస్టులకు టాటా చెప్పేయగా.. ఐదు రోజులకే కోహ్లీ కూడా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు. సుదీర్ఘ కాలం ఆడి.. కెప్టెన్‌గా జట్టుకు చిరస్మరణీయ విజయాలు అందించిన ఇరువురికి ఘనంగా, గౌరవపూర్వకంగా వీడ్కోలు పలకాల్సిందని పలువురు బీసీసీఐకి సూచించారు. తాజాగా నయావాల్ పుజారా కూడా రెండేళ్లుగా టెస్టు ఛాన్స్ కోసం నిరీక్షించి అల్విదా చెప్పాడు. దాంతో.. ఈ ముగ్గురికి గొప్పగా వీడ్కోలు పలకాల్సిన బీసీసీఐ మిన్నకుండిపోవడం సరికాదని యూట్యూబ్ ఛానెల్ వేదికగా శ్రీకాంత్ మండిపడ్డాడు.



### పుజారా, రోహిత్, కోహ్లీ

'దేశం తరఫున 100 టెస్టులు ఆడడం అంటే మామూలు విషయం కాదు. నూరు మ్యాచులు ఆడినవాళ్లంతా గొప్ప ఆటగాళ్లే. అలాంటి వాళ్లకు గౌరవపూర్వకంగా ఘనమైన వీడ్కోలు పలకాలి. అయితే.. రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ సమయంలో బీసీసీఐకి ముందస్తు సమాచారం లేదనే మాటతో ఏకీభవిస్తాను. కానీ.. అధికారులు వాళ్లతో మాట్లాడాల్సింది. కానీ అలా చేయలేదు. కోహ్లీ మరో రెండేళ్లు టెస్టులు ఆడాల్సింది. 'ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్ డ్రా చేసుకున్నాం' కాబట్టి కోహ్లీ లేకున్నా పర్లేదని కొందరు అంటున్నారు. ఇప్పుడు పుజారా సైతం పునరాగమనం ఆశలు సన్నగిల్లడంతో నిరాశతో వీడ్కోలు ప్రకటన చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో తనకు చోటు లభిస్తుందని ఆశించిన అతడికి సెలెక్టర్లు షాకిచ్చారు. రిటైర్మెంట్ ఆలోచనతో ఉన్న అతడితో మాట్లాడి ఒక టెస్టు అయినా ఆడించి ఉంటే బాగుండు. కానీ, సెలెక్టర్లు, బీసీసీఐ పెద్దలు పూజారాను అడిగిన పాపాన పోలేదు' అని శ్రీకాంతో నిప్పులు చెరిగాడు.

### చరిత్రాత్మక విజయాల్లో..

సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత్‌కు ఆడిన గొప్ప ఆటగాళ్లలో కోహ్లీ, పుజారా, రోహిత్ కచ్చితంగా ఉంటారు. టాపార్డర్‌లో విలువైన భాగస్వామ్యాలతో జట్టును ఆదుకున్న ఈ ముగ్గురు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ పర్యటనల్లో చరిత్రాత్మక విజయాల్లో భాగమయ్యారు. టెస్టుల్లో టీమిండియాను నంబర్ 1గా నిలిపిన కోహ్లీ 123 మ్యాచ్‌లు ఆడగా.. హిట్‌మ్యాన్ 67, నయావాల్ 103 మ్యాచ్‌ల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# బిగ్‌బాస్ 9 షురూ..
# ఈసారి రెండు ఇళ్లు, బిగ్‌బాసే మారుతున్నాడు!





బుల్లితెర ప్రేక్షకుల ఎదురుచూపులకు శుభం కార్డు పడనుంది. తెలుగు బిగ్‌బాస్ 9 షోకి రంగం సిద్ధమైంది. వచ్చేవారమే బిగ్‌బాస్ ప్రారంభం కానుంది. ఈ మేరకు తాజాగా ప్రోమో రిలీజైంది. సెప్టెంబర్ 7న బిగ్‌బాస్ 9 ప్రారంభం కాబోతుందని ప్రకటించింది. ఈసారి కూడా కింగ్ నాగార్జునే ఈ రియాలిటీ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నాడు. 9వ సీజన్ కావడంతో ప్రోమోలో నవగ్రహాలను చూపించారు. అలాగే ఈసారి రెండు హౌస్‌లు ఉంటాయన్నారు. ఒకటి సెలబ్రిటీల కోసం.. మరొకటి కామన్ మ్యాన్ కోసం అని తెలుస్తోంది. అలాగే బిగ్‌బాస్‌నే మారుస్తున్నట్లు చెప్పాడు నాగ్. అంటే బిగ్‌బాస్ వాయిస్ మారొచ్చని తెలుస్తోంది.

**అగ్నిపరీక్ష**

ఇప్పటికే కామన్ మ్యాన్ కోసం సెలక్షన్ జరుగుతోంది. హాట్‌స్టార్‌లో అగ్నిపరీక్ష అనే షో నిర్వహిస్తున్నారు. ఇందులో దాదాపు 15 మంది సెలక్టయ్యారు. వారికి రకరకాల గేమ్స్ పెడుతున్నారు. నచ్చినవారికి ఓట్లేసుకోమని ఆప్షన్ కూడా ఇచ్చారు. ఓట్లు ఎక్కువ వచ్చిన ఒకరిద్దరు కంటెస్టెంట్లను హౌస్‌లోకి పంపించవచ్చని తెలుస్తోంది. అలాగే అగ్నిపరీక్ష షో జడ్జిలైన బిందు మాధవి, నవదీప్, అభిజిత్.. ఇద్దరు, ముగ్గురు కంటెస్టెంట్లను సెలక్ట్ చేసి డైరెక్ట్‌గా పంపించవచ్చని భోగట్టా! మరి హౌస్‌లోకి ఎవరెవరు వెళ్తారో తెలియాలంటే వచ్చేవారం దాకా ఆగాల్సిందే!

# బాలకృష్ణ అఖండ 2 వాయిదా..
# ఓజీతో పోటీ ఉండకూడదనేనా?



టాలీవుడ్ సినీ జనాలతోపాటు వరల్డ్‌వైడ్‌గా తెలుగు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి అఖండ 2 బాలకృష్ణ బోయపాటి శీను క్రేజీ కాంబోలో విడుదలై బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అఖండకు సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే రోజులు లెక్కపెట్టుకుంటున్న అభిమానులకు నిరాశ కలిగించే వార్త ఒకటి షేర్ చేశారు మేకర్స్. అఖండ 2 అనుకున్న సమయానికి రావడం లేదు. అవును మీరు చదివింది.. విన్నది నిజమే. పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ సెప్టెంబర్ 25న విడుదలవుతుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్‌తో పోటీ ఉండొద్దనే బోయపాటి టీం ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉంటుందని నెట్టింట చర్చ నడుస్తుండగా.. దీనిపై అధికారికంగా మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. మూవీ ప్రకటించినప్పటి నుంచి ఇండియన్ సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుగా నిలుస్తోంది అఖండ 2. విడుదలైన అన్ని భాషల్లో టీజర్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉండేందుకు బెస్ట్ అవుట్ పుట్ ఇవ్వడం కోసం మరింత సమయం కావాల్సి ఉంది. రీరికార్డింగ్, వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం టీం నిరంతరం అవిశ్రాంతంగా శ్రమిస్తోంది. ఫస్ట్ పార్టును మించిన సక్సెస్ అందుకునేలా సినిమాను రెడీ చేసేందుకు విడుదల తేదీని మారుస్తున్నాం. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేశారు. ప్రేక్షకుల ఎదురుచూపులకు సరిపడే వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నామని సుదీర్ఘ సందేశాన్ని మూవీ లవర్స్, అభిమానులతో షేర్ చేసుకున్నారు మేకర్స్. అఖండ 2 రావాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# గొడవ చేయాలనుకోవట్లేదు.. కానీ, అందుకే తెలుగు సినిమాలు చేయట్లేదు



ఆనంద్ మూవీతో హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయమైంది కమలినీ ముఖర్జీ. స్టైల్, గోదావరి, గమ్యం, గోపి గోపిక గోదావరి.. ఇలా పలు సినిమాల్లో కథానాయికగా నటించింది. చివరగా తెలుగులో గోవిందుడు అందరివాడేలే సినిమాలో కనిపించింది. ఆ తర్వాత రెండు పరభాషా చిత్రాలు చేసిన ఆమె 2016 నుంచి ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైంది. తాజాగా తను ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగులో నేను అన్ని రకాల ఎమోషన్స్ ఉండే అమ్మాయిగా నటించాను. చాలా సినిమాల్లో నేను అమ్మానాన్న లేని అనాథగానే కనిపించాను. బలమైన స్త్రీ పాత్రలు చేశాను. అదే సమయంలో చాలా సున్నితమైన అమ్మాయిగానూ కనిపించాను. కానీ, రానురాను అలాంటి బలమైన క్యారెక్టర్లు నాకు టాలీవుడ్‌లో రాలేదు. గోవిందుడు అందరివాడేలే సినిమాలో నాకు సరైన ప్రాముఖ్యత లేదనిపించింది. మూవీ పూర్తయ్యాక నేను పోషించిన పాత్ర చూసుకుని నాకే ఇబ్బందిగా అనిపించింది. బాధపడ్డాను కూడా! దానికోసం నేను గొడవపడాలని, రచ్చ చేయాలని అనుకోలేదు. అందుకే.. గోవిందుడు అందరివాడేలే తర్వాత తెలుగు సినిమాలు చేయకూడదని నిర్ణయించుకుని టాలీవుడ్‌కు దూరంగా ఉన్నాను. అలా అని నాకు ఎవరిపైనా కోపం లేదు. సినిమాలో చాలా జరుగుతుంటాయి. దర్శకుడు ఓ సీన్ చేయమంటారు. తీరా అది అవసరం లేదనో, బాగోలేదనో దాన్ని ఎడిటింగ్‌లో తీసేస్తుంటారు. ఆ విషయాన్ని మాకు చెప్పరు. ఒక మాటైనా చెప్పకుండా మన సీన్, డైలాగులు తీసేస్తే బాధనిపిస్తుంది. దాన్ని నేను లైట్ తీసుకోలేను. బాధగా అనిపించడంతో తెలుగు సినిమా నుంచి తప్పుకుని ఇతర భాషల్లో చేశాను. మలయాళ మూవీ పులి మురుగన్(2016) తర్వాత నాకు పెళ్లయింది. అందుకే సినిమాలకు దూరంగా ఉన్నాను. చిన్నప్పుడు చదువుకే కేటాయించాను. పెద్దయ్యాక సినిమాలు చేశాను. ఇప్పుడు భార్యగా కుటుంబాన్ని చూసుకోవాలనుకున్నాను అని కమలినీ ముఖర్జీ చెప్పుకొచ్చింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్



# 'గోలీసోడా' డైరెక్టర్‌తో రాజ్ తరుణ్ మూవీ.. ట్రైలర్ రిలీజ్

'గోలీసోడా', గోలీసోడా-2 చిత్రాల దర్శకుడు,ప్రముఖ కెమెరామెన్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో గోలీసోడా ఫ్రాంఛైజీ లో భాగంగా గోలీసోడాలోని స్పిరిట్‌ను.. ఆ లెగసీని కంటిన్యూ చేస్తూ ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ద్వి భాషా చిత్రగా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో రాజ్ తరుణ్ కథానాయకుడు. ఆయన చిత్రంతో తమిళంలోకి ఎంట్రీ ఇస్తున్నారు. సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ఈ చిత్రంలో ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మాణంలో జరుపుకుంటోన్న ఈ చిత్రానికి వినాయక చవితి పర్వదినాన 'గాడ్స్ అండ్ సోల్జర్'గా టైటిల్‌ని ఫిక్స్ చేసి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్.. ప్రముఖ తమిళ కథానాయకులు విజయ్ సేతుపతి, విజయ్ ఆంటోని, ఆర్యలతో పాటు మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తమ ఎక్స్ అకౌంట్ వేదికగా టైటిల్‌ను ట్వీట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ " గోలీసోడాలోని రఫ్‌నెస్‌ను, న్యూ చాప్టర్‌లో ఈ సినిమాలో ఆడియన్స్ చూడబోతున్నారు. ఈ టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ టీజర్‌తో మా సినిమాపై ఆడియన్స్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. తప్పకుండా మా చిత్రం తెలుగు, తమిళ భాషల్లో అందరి అంచనాలను అందుకుంటుంది. ఈ సందర్భంగా మా టైటిల్ టీజర్‌ను తమ సోషల్ మీడియాలో షేర్ చేసి మమ్ములను సపోర్ట్ చేసిన అందరికి ధన్యవాదాలు' అన్నారు. రాజతరుణ్, సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నాడు.



# ఇదేదో విచిత్రంగా ఉందిగా.. ప్రభాస్ తండ్రిగా స్టార్ హీరో

ప్రభాస్ స్పీడ్ చూస్తుంటే మెంటలెక్కుతుంది.. 'సలార్', 'కల్కి' విజయాలతో ఊపు మీద ఉన్న రెబల్ స్టార్ గ్యాప్ లేకుండా వరుస సినిమాలతో అభిమానులను ఆనందపరిచేస్తున్నారు. భారీ హిట్‌లతో మంచి ఉత్సాహం అందిపుచ్చుకున్న ప్రభాస్ తన కెరీర్‌లో మరింత దూసుకుపోతున్నాడు. 'సలార్' విజయం, ఆ తర్వాత 'కల్కి 2898 ఏ.డి.' లాంటి పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ ప్రభాస్ ఖాతాలో చేరడంతో అభిమానుల ఆనందానికి కూడా అవధులు లేకుండా పోయాయి. కల్కి సినిమా రూ.1000 కోట్లకుపైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీలో సంచలనంగా నిలిచింది. ఇప్పుడు ప్రభాస్ 'రాజా సాబ్' అనే సినిమా కోసం షూటింగ్ చేస్తున్నాడు. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ ఎంటర్టైనర్‌లో ప్రభాస్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నాడు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ సినిమాను జనవరి 9న విడుదల చేయనున్నట్టు సమాచారం. రాజా సాబ్ తర్వాత ప్రభాస్ సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో 'స్పిరిట్' అనే సినిమాలో నటించనున్నాడు. ఇప్పటికే టైటిల్ ఫిక్స్ కాగా, ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాపై ఇప్పుడో ఆసక్తికరమైన వార్త ఇండస్ట్రీలో హల్చల్ చేస్తోంది. స్పిరిట్‌లో ప్రభాస్ తండ్రి పాత్రలో మెగాస్టార్ చిరంజీవి కనిపించబోతున్నారని టాక్. స్పిరిట్ కథలో హీరో తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్టు సమాచారం. యానిమల్ సినిమాలో అనిల్ కపూర్ రణబీర్ తండ్రిగా ఎలా ఆకట్టుకున్నాడో గుర్తుండే ఉంటుంది. అలాగే స్పిరిట్‌లోనూ ఆ స్థాయిలో ఒక పవర్‌ఫుల్ ఫాదర్ రోల్ ఉండబోతుందని, ఆ పాత్ర కోసం చిరంజీవిని సంప్రదిస్తున్నారని ఇండస్ట్రీలో చర్చ. సందీప్ రెడ్డి వంగ ..చిరంజీవిని కలిసేందుకు ప్రయత్నిస్తున్నారట. మెగాస్టార్ ఒప్పుకుంటే ఇది టాలీవుడ్‌లోని మరో భారీ కలయికగా నిలిచే అవకాశం ఉంది. ఈ వార్తపై ఎలాంటి అధికారిక ప్రకటన అయితే లేదు. కానీ చిరు %-% ప్రభాస్ లాంటి ఇద్దరు స్టార్‌లను ఒకే ఫ్రేమ్‌లో చూడాలనేది అభిమానుల కల. ఈ వార్త నిజమైతే, స్పిరిట్ సినిమాపై ఆసక్తి మరింత రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం చిరంజీవి .. విశ్వంభర, మన శంకర్ వర ప్రసాద్ గారు చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇందులో విశ్వంభర వచ్చే ఏడాది సమ్మర్‌కి రానుండగా, మన శంకర్ వరప్రసాద్ గారు సంక్రాంతికి రానుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com